VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 19 నంచిక 67] విజయవాడ 27—5—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం నంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
నంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

100% తెలుగు సూటింగులకు, షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

ప్రత్యేకతెలంగాణా సత్యాగ్రహం పునఃప్రారంభం

శ్రీమతి సదాలక్ష్మి ప్రభృతుల నిర్బంధం

హైదరాబాద్, మే 26

మూడువారాల విరామం తరువాత ప్రత్యేక తెలంగాణా ఆందోళన నేడు పునఃప్రారంభమైంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లతో సహా తెలంగాణా ప్రాంతంలోని అనేక ప్రదేశాలలో సత్యాగ్రహాలు జరిగాయి. మొత్తం 500 మంది అరెస్టయ్యారు.

ఇది తమ ఆందోళనలో "ద్వితీయఘట్టం" అని ప్రకటనమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేర్కొన్నారని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం డిమాండ్‌ను కేంద్రం అంగీకరించేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వ సచివాలయం, అసెంబ్లీ వెంటర్‌తోసహా పలుచోట్ల సత్యాగ్రహాలు జరిగాయి.

అసెంబ్లీ గేట్లలో 39 మంది సత్యాగ్రహుల తొలి బలానికి మాజీమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి నాయకత్వం వహించారు. ప్రకటనలు, నమూనేలపైనున్న నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు వారినందరినీ పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

కొందరు విద్యార్థులతో కూడిన మరో బృందం సచివాలయం ముందు సత్యాగ్రహం జరిపారు. వారినీ పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టయిన వారిలో శ్రీ జి. రామారావు (ఎం. ఎల్. ఎ) శ్రీ గోవిందసింగ్ వున్నారు. వివిధ ప్రదేశాలలో 40 మంది బాలబాలికలు కూడా అరెస్టయ్యారు. సత్యాగ్రహులందరూ కాంగ్రెసు జెండాలతో ప్లేకార్డులతో ప్రదర్శన జరిపారు.

కేంద్రంచే రు. 1 కోటి మంజూరు

తుపాను బాధితులకు

న్యూఢిల్లీ, మే 26

కోస్తా ఆంధ్రప్రాంతంలో తుపాను బాధితులను ఆదుకొనేనిమిత్తం తక్షణ సహాయక చర్యలను చేబట్టడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నేడు 1 కోటి రూపాయలను మంజూరుచేసింది.

అవసరాన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఇకముందుకూడ కేంద్ర సహాయం అందుతుంది. తుపాను నష్టాలకు సంబంధించిన వివరాలపైన రాష్ట్రప్రభుత్వ నివేదికకొరకు కేంద్రం ఎదురు చూస్తున్నది.

తుపానుకు గురైన ప్రాంతాలలో పర్యటించి, సహాయకచర్యలు నిమిత్తం నిధులు ఏ మేరకు కావాలో అంచనా వేయడానికిగాను కేంద్ర అధికారుల బృందాన్ని కోస్తా ఆంధ్ర ప్రాంతానికి పంపనున్నారు

తుపాన్ బాధితులకు పద్మశ్రీ అక్కినేనిచే రు. 10 వేలు విరాళం

హైదరాబాద్, మే 26

ప్రసిద్ధ సినినటులు, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు తుపాన్ బాధితుల సహాయార్థం రు. 10 వేల చెక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డికి నేడు సమర్పించారు.

తుపాన్ బాధితుల సహాయార్థం ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా చిత్ర నిర్మాతలకుకూడా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు విజ్ఞప్తిచేశారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 26 వ తేదీన అత్యధిక ఉష్ణోగ్రత 102.6 ఫారన్‌హైట్ డిగ్రీలు.

నాగర్ కర్నూలులో 20 వేల మందితో సమైక్యతా సభ

నాగర్‌కర్నూల్, మే 26

విశాల రాష్ట్రంలోనే తెలంగాణా ప్రజల ప్రయోజనాలు పరిరక్షింపబడగలవని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో ఉద్ఘాటించారు. ఈ సభ రాష్ట్రసమైక్యసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడింది.

తాను పదవినుండి వైదొలగడంద్వారా తెలంగాణా ప్రజలులాభపడితే తాను పదవినుండి నిష్క్రమించడానికి ఎట్టి అభ్యంతరంలేదని పేర్కొన్నారు.

బహిరంగసభకు 20 వేల మంది ప్రజలు హాజరయ్యారు.

ఆర్థిక, పారిశ్రామికీకరణ విస్తృతాభివృద్ధికి అవకాశంవుందే విశాల రాష్ట్రంలో తెలంగాణా ప్రజలకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, తద్వారా వ్యవసాయంపై ఆధారపడేవారికి ఏడాది పొడుగునా ఆధారం వుంటుందని, శీఘ్రగతిన అభివృద్ధిచెందే గ్రామీణ విద్యుదీకరణ, లిఫ్ట్-ఇరిగేషన్ పథకాలద్వారా ఏడాదికి రెండు మూడు పంటలు పండించడానికి అవకాశం ఏర్పడుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

తెలంగాణా ప్రజల ప్రయోజనాలను తాను అడ్డుగా నిల్చానని, విశాలరాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌లో మెజారిటీ ప్రజలు తమ ప్రతినిధులద్వారా అభిప్రాయం వ్యక్తపరుస్తే తాను సంతోషంగా పదవినుండి నిష్క్రమిస్తానని, గత 13 సంవత్సరాలుగా ఏకధిగిన పదవిలో వుండడంవల్ల యిక తనకు పదవిపైగాని, అధికారంపైగాని ఎవిధమైన

[మిగతా 2 వ పేజీలో]

6 గురుకాంగ్రెసు ఎం.ఎల్.ఎ.ల బహిష్కరణ : ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆదేశం

హైదరాబాద్, మే 26

నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు, పార్టీ క్రమశిక్షణను అతిక్రమించినందుకు ఆరుగురు కాంగ్రెసు శాసన సభ్యులను మూడుసంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ బహిష్కరించింది.

బహిష్కరింపబడిన కాంగ్రెసు శాసన సభ్యులు: శ్రీయుతులు అచ్యుతరెడ్డి, ఎం. మానికరావు, ఎం. ఎం. హాషీమ్, టి. అంజయ్య, జి. రామారావు, పి. నరసింగరావు. శ్రీ నరసింగరావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుకూడా.

రక్తపాతం, విధ్వంసం అంటూ ప్రేలనేసినదేనని ఇతర కార్యకారుణ్యత కాంగ్రెసు కార్యకర్తలపై కూడా నిరాధార ఆరోపణలు మోపడానికి మొగ్గుచూపే వ్యక్తులతో ఒక ఎడ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్ శ్రీ కాసాని వెంకటస్వామి నుతికా విలేకర్లకు తెలియచేశారు.

ఎ. ఐ. సి. సి. సంధి తొంగింపవలసిందిగా నిర్బంధ చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది.

శాసన సభ్యులను తొలగిస్తూ చేసిన తీర్మానాన్ని, ఒక వ్యక్తి మినహా, సమావేశంలో అందరు ఏకగ్రీవంగాలభించినట్లు.

ఆ వ్యక్తి తెలంగాణా ప్రాంతీయకమిటీ అధ్యక్షుడు శ్రీ జె. దామోదరావు.

ఆంధ్ర కోస్తాజిల్లాలలో పెనుతుపాన్ తీవ్ర వరదలవల్ల సంభవించిన నష్టానికి

[మిగతా 2 వ పేజీలో]



రేపే విడుదల!
ఉదయం 9గం॥05ని॥ ఆటతో ప్రారంభం
శ్రీరాజ్ ఆర్ట్ పిక్చర్స్ వారి
సగర్వంగా సమర్పించు
ఇద్దరు కుటుంబాలు
దా॥ ప్రకాశరావు నిర్మాత: పి.కె.వి. సుందరపల్లి

కథానాయకుడు
దర్శకత్వం: కె.హేమాంబరధరరావు
నిర్మాత: కె.గోపాలకృష్ణ

శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్	విజయవాడ
కృష్ణ కిషోర్ టాకీస్	మచిలీపట్నం
కృష్ణా పిక్చర్ ప్యాలెస్	గుంటూరు
స్వరాజ్ టాకీస్	తెనాలి
వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్	నర్సరావుపేట
వెల్‌కం టాకీస్	భీమవరం
నరేంద్ర చిత్రమందిర్	తణుకు
గోపాలకృష్ణ టాకీస్	ఏలూరు
ప్రభాత్ టాకీస్	తాడేపల్లిగూడెం
కమలేశ్వర టాకీస్	అమలాపురం
క్రౌన్ టాకీస్	కాకినాడ
నాగదేవి పిక్చర్ ప్యాలెస్	రాజమండ్రి
శ్రీకృష్ణ సినిమా	విజయనగరం
లక్ష్మీ టాకీస్	విశాఖపట్నం
శ్రీకృష్ణ టాకీస్	మందపేట
మెస్సర్స్ లీలామహల్	పాలకొల్లు
శేషమహల్	నెల్లూరు

★

సీడెడ్

చాంద్ టాకీస్	కర్నూలు
శ్రీకాంతం టాకీస్	అనంతపూర్
ప్రభాత్ టాకీస్	బళ్ళారి
జ్యోతి టాకీస్	తిరుపతి
నిర్మల్ టాకీస్	ఆదోని
గురునాథ్ టాకీస్	చిత్తూరు
అన్వార్ టాకీస్	ప్రొద్దుటూరు
దీపక్	హైదరాబాద్
అలంకార్	సికింద్రాబాద్

తుపాను, వరదబాధితుల సహాయార్థం
తెలుగు చలన చిత్రోత్సవము
30—5—69 నుండి 5—6—69 వరకు
ప్రతిరోజూ కొత్తచిత్రం ★ రోజూ 3 ఆటలు
మీరుఇచ్చే ప్రతిపైసా తుపాను, వరదబాధితులకే! ఈవసూలైన మొత్తముతుపాను, వరదబాధితుల సహాయార్థము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి అందజేయబడును.

తేదీ వారము	విజయవాడ శ్రీ లక్ష్మీ టాకీస్	గుంటూరు శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్	భీమవరం శ్రీ వెంకటరామాటాకీస్
30-5-69 శుక్రవారం	అన్నపూర్ణా వారి ఇద్దరు మిత్రులు	అన్నపూర్ణా వారి తోడి కోడళ్లు	చందమామా ఫిల్మ్స్ దొంగల్లో దొర
31-5-69 శనివారం	అన్నపూర్ణా వారి తోడి కోడళ్లు	రాజ్యం పిక్చర్స్ నర్తనశాల	శ్రీ శంభూఫిల్మ్స్ పూజాఫలము
1-6-69 ఆదివారం	బాబూమూవీస్ మంచిమనసులు	అన్నపూర్ణా వారి ఇద్దరు మిత్రులు	బాబూమూవీస్ మూగమనసులు
2-6-69 సోమవారం	రాజ్యం పిక్చర్స్ నర్తనశాల	అన్నపూర్ణా వారి చదువుకున్న అమ్మాయిలు	విక్రమ్ వారి తెనాలి రామకృష్ణ
3-6-69 మంగళవారం	అన్నపూర్ణా వారి దొంగరాముడు	పి.ఏ.పి. వారి భార్యాభర్తలు	అన్నపూర్ణా వారి డాక్టర్ చక్రవర్తి
4-6-69 బుధవారం	పి.ఏ.పి. వారి భార్యాభర్తలు	అన్నపూర్ణా వారి డాక్టర్ చక్రవర్తి	అన్నపూర్ణా వారి ఇద్దరు మిత్రులు
5-6-69 గురువారం	విక్రమ్ వారి తెనాలి రామకృష్ణ	బాబూమూవీస్ మూగమనసులు	రాజ్యం పిక్చర్స్ నర్తనశాల

నిర్మాతలు, ప్రదర్శకులు సహకారంతో
"నిర్వాహకులు"
నవయుగ ఫిల్మ్స్, నిజయవాడ. శ్రీఫిల్మ్స్, సికిందరాబాద్. & అనీల్ ప్రభాత్ గుంతకల్లు నిజయవాడ

ద్వేషం వేసవి ఎండ ★ స్నేహం చల్లని నీడ

నెహ్రూ స్మారక పథకాల అమల్లో అలసత్వం

న్యూఢిల్లీ, మే 26

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆకస్మికంగా యిప్పటికి అంటే ఆగస్టు 17 నాటికి 6000 పథకాలు ఉండాలి. కానీ ఇప్పటికి కేవలం 1967 ఆగస్టు 17 నాటికి ఒక్క రాజస్థాన్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాలకూ, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతానికీ చెందిన ప్రాంతీయకమిటీలన్నీ పథకాలు పంపించాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా పథకాలు పంపించలేదు. ఢిల్లీలో కూడా ఇంకా పథకాలు పంపించలేదు. ఢిల్లీలో ఇటువంటి పథకాలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి పథకాలు పంపించడానికి ఆగస్టు 17 నాటికి ఇంకా కోటా [illegible] కోటి రూపాయలు ఉన్నాయి.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ

నేడు వర్ధంతి నేడే

నెహ్రూ స్మారకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఆగస్టు 27 న జరిగిన పరిశోధన కొనసాగిస్తున్నారు. ఇటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగం ఉద్యమం, డాక్టర్ రామమనోహర్ లోహియా రాజకీయ జీవితం వగైరా వివిధ అంశాలపైన పరిశోధనలు కొనసాగుతున్నాయి. లైబ్రరీలో రాజారామమోహనరాయ్‌కాలం నుండి నెహ్రూ శకంవరకు గ్రంథాలు సేకరించబడ్డాయి. అనూ [illegible] లాలకు చెందిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక చరిత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఈ లైబ్రరీలో ప్రాంతీయుల నేస్తను, [illegible] కోపిలిచెకన్ చిత్రహింసలకు బలి ప్రత్యేక ప్రాధాన్యతను ఆంగ్లమని లైబ్రరీ డైరెక్టరు శ్రీ బి. ఆర్. నందా తెలియజేశారు. జవహర్‌లాల్ నెహ్రూతో కలిసి పనిచేసిన ప్రసిద్ధ వ్యక్తులు రాసిన అనేక వ్రాతప్రతులను లైబ్రరీ అధికారులు సంపాదించగలిగారు. వైస్రాయ్‌లు శ్రీయుతులు జి.వి. నరేశన్, డాక్టర్ యస్.యన్. హార్కికర్, సర్ ఆర్.పి. పరాంజపే, సర్ ఆర్.పి. పరాంజపే, సర్.బి.ఎన్. రావు, సర్ వై. చింతామణి ప్రభృతులకు చెందిన వ్రాతలుకూడా వున్నాయి.

ఇటీవల ఈ లైబ్రరీ సేకరించినవ్రాతలలో సర్ సి.వేంకటరామన్ సిరోమణి తియా వ్యక్తిగత వ్రాతలు కూడా వున్నాయి.

మైక్రో ఫిలిం విభాగంలో బ్రిటిష్ కాలానికి చెందిన వ్రాతలను సేకరించినందుకు లైబ్రరీ గర్విస్తోంది. వీటిలో లార్డు హార్డింజి, లార్డు చెమ్స్‌ఫోర్డు, ఎల్విన్ మాంటేగూ, లార్డు రీడింగ్ వారిని వ్రాతలు వున్నాయి. ఇటీవలి కాలానికి చెందిన వ్రాతలకు సంబంధించిన మైక్రోఫిలింలు త్వరలోనే సేకరించాల్సివుంది

లైబ్రరీ ఫొటోగ్రాఫ్ విభాగంలో సుమారు 25,000 ఫొటోలు సేకరించబడ్డాయి. వాటిలో స్వాతంత్ర్య పోరాట కాలానికి చెందిన అరుదుగా లభించే కొన్ని ఫొటోలు కూడా వున్నాయి.

లైబ్రరీలో ప్రస్తుతం సుమారు 30 వేల గ్రంథాలు వున్నాయి. భారతీయ, విదేశాలకు చెందిన అనేక సంస్థలు, వ్యక్తులు నెహ్రూను ఇచ్చిన అనేక గ్రంథాలుకూడా వాటిలో వున్నాయి.

1968 లో ఆ లైబ్రరిని ప్రారంభించిన తర్వాత సుమారు 100 మంది భారత,విదేశీ పరిశోధకులు ఆ గ్రంథాలను వినియోగించుకున్నారు.

ఈ లైబ్రరిని, మ్యూజియాన్ని నిర్వహించే ట్రస్టీల సంఘం ప్రత్యేక పరిశోధనలో ఆసక్తి వేదనాన్ని తనకుతానుగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ సంఘ వార్షిక బడ్జెటు రు. 10 లక్షలు.

ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తి నష్టానికి బాధ్యత చెన్నారెడ్డి ముఠాదే

శ్రీ యజ్ఞనారాయణ విమర్శ

గుంటూరు, మే 26

బాలకాలంగా తెలుపుకుంటూ పని చేసిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇటీవల తమంతట తానుగా బయటపడిచేసిన ప్రకటనలకు విలువ విశ్వసనీయత లేనివి కాబట్టి నమ్మకూడదని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (జనసంఘం) ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో నివసిస్తున్న ఆంధ్రులపై జరిగిన అత్యాచారాలు, ప్రభుత్వ ఆస్తికి ఆంధ్రుల ప్రైవేటు ఆస్తులకు కలిగిన నష్టానికి ఆంధ్రులే బాధ్యులని ఆయన ఒక ఉన్నత ప్రకటన చేశారు. ఈ నష్టాలకంటటికి చెన్నారెడ్డి, అయ్యదేరెడ్డి, కొండా లక్ష్మణ్, పదాలక్ష్మి, వారి అనుచరులే మొత్తంగా బాధ్యత. వారిని అస్తులను స్వాధీనం చేసుకొని జరిగిన నష్టాన్ని పూడ్చాలి అని అన్నారాయన.

తెలంగాణా ప్రత్యేకించి హైదరాబాద్, నిజామాబాద్‌లలో గోడలపై వ్రాయబడిన అసభ్య వ్రాతలను చెరిపి వేయాలని డా॥ చెన్నారెడ్డి ఇటీవల ప్రకటించడాన్ని బట్టి ఆ అశ్లీల, అసభ్యత వ్రాతలకు ఆయన బాధ్యుడనేది స్పష్టమౌతుంది. ఆ డాక్టర్ సంస్కారాన్ని ఆ ప్రకటన వెల్లడిస్తున్నది. సభ్యతగల తెలంగాణా ప్రజలు, ఆ వ్యక్తులు నాయకత్వాన్ని తిరస్కరించడమేగాక మొత్తంగా ఖండించడం అవసరం. విఫలమౌతున్న ఉద్యమాన్ని ఇటువంటి పద్ధతులద్వారా నిలబెట్టలేరు అని శ్రీ యజ్ఞనారాయణ అన్నారు.

సముచితమైన ఉస్మానియా విద్యార్థుల నిర్ణయం

మాజీ విద్యార్థి నాయకుల హర్షం

హైదరాబాదు, మే 25

త్వరలోనే పరీక్షలుజరగవలసి ప్రదర్శనగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులవద్దకు,ప్రభుత్వం వద్దకు వెళ్ళాలని ఉస్మానియా విద్యార్థుల పోరం తీసుకున్న నిర్ణయానికి హర్షాన్ని ప్రకటిస్తూ వివిధ కాలేజీలకు చెందిన విద్యార్థి యూనియన్ల మాజీ అధ్యక్షులు బేదర్ల నేడొక ప్రకటన చేశారు.

అమాయకులైన విద్యార్థుల ఒక సంవత్సరం నష్టపోవటం కాకుండా చూడాలని 28 న జరిగే ప్రదర్శనలో పాల్గొనాలని వారు ఉస్మానియా విద్యార్థులను కోరారు.

జంటనగరాలల్లోని వివిధకాలేజీలకుచెందిన మూడువేలమంది విద్యార్థులను ఇదివరకే సంప్రదించామని ప్రదర్శనలో నాలుగువేల మంది వరకు పాల్గొనవచ్చునని విద్యార్థి పోరం అధ్యక్షుడు ప్రకటించారు.

కొసిగిన్ కాబూల్ రాక

మాస్కో, మే 26

సోవియట్ ప్రధాన మంత్రి అలెక్సీ కొసిగిన్ అధికార పర్యటన నిమిత్తం నేడు కాబూల్‌కు చేరుకున్నట్లు "టాస్" తెలియజేసింది.

హైదరాబాదులో జూన్ 5 న మహిళా సదస్సు

హైదరాబాద్, మే 25

శాంతి స్థాపన, పిల్లల విద్య, గోడలమీద అశ్లీలవ్రాతలను వ్యతిరేకించి అత్మగౌరవ రక్షణ వగైరా వివిధ సమస్యలపై చర్చించేందుకు హైదరాబాద్‌లో జూన్ 5 న మహిళా సదస్సు జరపాలని తెలుగునాడు శాంతిసమితి మహిళా విభాగం నిర్ణయించింది.

పిల్లల్లో దర్యలు, గూండాదర్యలు జరిగే నేపథ్యంలో ప్రజలలోను, ప్రత్యేకించి మహిళలలోను విశ్వాసాన్ని నెలకొల్పడంకోసం సదస్సు వివిధ పద్ధతులను రూపొందిస్తుంది. ఈ సదస్సును శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రారంభిస్తారు. ఈ సదస్సులో వివిధ మహిళాసంస్థలు, శాసన సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుప్రసిద్ధ సాంఘిక కార్యకర్తలు పాల్గొంటారు.

సారథ్యసంఘానికి చైర్మన్‌గా శ్రీమతి సీతాకుమారి, కన్వీనర్‌గా శ్రీమతి బి. కస్తూరీ బాయిలను ఎన్నుకున్నారు. శ్రీమతులు సుమిత్రాదేవి, ఎం. ఎల్. ఎ. గడ్డమ్మ, ఎం. ఎల్. ఎ. చంద్రమతీదేవి, ఎం. ఎల్. ఎ. సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి, ఆశాదేవి (మునిసిపల్ కౌన్సిలర్), బిక్ రాణీగారి, కనకదుర్గాదేవి, లక్ష్మీ కుమారి సారథ్య సంఘంలో ఉన్నారు.

నేటి దుర్భర పరిస్థితులకు పాలక పార్టీదే బాధ్యత

అడిక్‌మెట్ యువజన మహాసభలో శ్రీ ప్రతాపరెడ్డి వివరణ

హైదరాబాద్, మే 26

తెలంగాణాలోని, భారతదేశంలోని యితర ప్రాంతాల్లోనేమి యీనాడు సామాన్యమైన పులు గురిఅవుతున్న నిరుద్యోగ, నిరాశ్రయస్థితులు, శతనేక దైనందిన సమస్యలకూ ఆంధ్రప్రాంతీయులుగానీ తెలంగాణా వాసులుగానీ బాధ్యులుకారు. ప్రజలు పడుతున్న యీ కష్టనష్టాలన్నిటికీ గత 20 ఏండ్లుగా కాంగ్రెస్ అనుసరిస్తున్న తప్పుడు విధానాలూ, గాడాన్యమానపులు అనుసరించిన దోషకోణమే కారణం అని ప్రజాస్వామ్య యువజన సంఘం, అడిక్‌మెట్ శాఖ వార్షిక మహాసభను నిన్న ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి చెప్పారు.

ప్రజలు యువజనోద్యమాన్ని ఓడిపరిచిన పాలక పార్టీని అనుసరించారు. అయితే కాంగ్రెస్ యీనాడు అవినీతి పరులను ముఖ్యతగ్గులను, స్వార్థపరులైన నాయకులను అనుసరిస్తున్నది. రాగానీంగవంటి దేశభక్తులు, గాంధీజీవంటి మహాత్ములు తమ జీవితాలు నెండుకు బలిచేశారో, వారే ఆశయాన్ని సాధించడానికో ప్రజాస్వామ్య, అవినీతిపరులైన రాజకీయ వేత్తలు, నాడు అగుపరిస్తున్న తప్పుడు విధానాలను వ్యతిరేకించగాను, భారతదేశంలో సోషలిజం నిర్మాణం కోసమై జరుగుతున్న పోరాటంకోసం యువజనులు తమ పాత్రను, బాధ్యతను గుర్తించాలని శ్రీ ప్రతాపరెడ్డి చెప్పారు.

ప్రజల కోసమని, ప్రజల కోర్కెలను తప్పుదోవలు పట్టించడానికై యీ నాడు రాజకీయ నేతృత్వం మతం, ప్రాంతం, కులం, తెగలను ఆయుధాలుగా వినియోగించుకొంటున్నారు. ఈ వివాదాలలో కక్షపెట్టబడుతున్న ప్రమాదాన్ని యువకులు గుర్తించి యీ దోపిడిదారులకు వ్యతిరేకంగా సమైక్యం కావాలి.

సమావేశానంతరం డాక్టర్ కాకర్ హుస్సేన్, ప్రసిద్ధ రాష్ట్ర కార్మిక నాయకులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిగారల హాజరు రణాలపట్ల సమావేశం తన గాఢ సంతాపాన్ని ప్రకటించింది. మన రాష్ట్రంలో యిటీవల సంభవించిన తుపానులో ప్రాణాలు కోల్పోయిన వారిపట్ల మహా సమావేశం తన సంతాపాన్ని వెల్లడించింది.

మహాసభకు శ్రీ బి. యాదగిరి అధ్యక్షత వహించారు. శ్రీ కె. గోపాలరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్లు ప్రతిపాదించిన నిరుద్యోగ వ్యతిరేక పోరాటంలో పాల్గొనాలని మహాసభ మహా తీర్మానంలో యువకులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

అడిక్‌మెట్ యువజన సంఘానికి అధ్యక్షులుగా శ్రీ కె. గోపాలరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు సత్యనారాయణ, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. ఎల్లయ్య, సహాయ కార్యదర్శులుగా కె. హనుమంతరావు, ఎ. రాజయ్యలు, కోశాధికారిగా శ్రీ ఎస్. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, కె. పాండు, వి. వెంకటస్వామి, జి. కృష్ణ, కె. వెంకటేశం, జి. వై. కృష్ణలు ఎన్నికయ్యారు.

శ్రీ ధరరెడ్డిని బలపరుస్తూ ప్రకటన

తెలంగాణా ప్రజాసమితి నాయకునిగా

హైదరాబాదు, మే 25

తెలంగాణా ప్రజాసమితిని, తెలంగాణా ఉద్యమాన్ని, నిస్వార్థమైన యువజనోద్యమంగా నిలబెట్టేందుకు విద్యార్థి నాయకుడు శ్రీధర రెడ్డి తీసుకున్న సాహసోపేతమైననిర్ణయాన్ని వరంగల్ ప్రజా సమితి నాయకులు శ్రీ సాంబశివరావు అభినందించారు.

శ్రీ శ్రీధరరెడ్డి నాయకత్వానగల ప్రజా సమితి వరంగల్‌లోని మిగతా తెలంగాణాలోని యువకులు బలపరుస్తారని ఆయన అన్నారు.

మహిళా కార్యకర్తల సమావేశం

హైదరాబాద్ సూర్యనగర్‌లో

[illegible] మే 25 [illegible] లోని సూర్య నగర్ [illegible] మహిళా వాలంటీర్ల [illegible] తెలంగాణా. [illegible] తెలంగాణా రక్షణల విషయాలో ప్రజాసమితి యిచ్చిన హామీలను గురించి శ్రీమతి రాజమణి దేవి వివరించారు.

గోడలమీద వ్రాసిన అశ్లీల వ్రాతలను చెరిపెయ్యాలనీ తెలంగాణా రక్షణల విషయంలో ప్రజలకు ప్రజాసమితి యిచ్చిన హామీలను గౌరవించాలనీ ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యత కోసం, విరుద్యోగ సమస్య పరిష్కారానికి స్థానిక గాంధీ భవన్‌లో మహిళా సదస్సు జరపాలని నిర్ణయించారు.

జౌళి కార్మికుల ఐక్యతావశ్యకత

శ్రీ అమ్‌లోక్‌రామ్ ఉద్ఘాటన

హైదరాబాద్, మే 25

డి.టి.ఆర్. మిల్లు కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అమ్‌లోక్‌రామ్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ రెండవ జౌళి వేజ్‌బోర్డు సిఫార్సుల నమలుచేయుటకు ప్రభుత్వం త్రైపాక్షిక చర్చలు ప్రారంభించాలని నేడు డిమాండ్ చేశారు.

కార్మికులకు లాభకరమైన ఈ సిఫార్సులను అమలుజరిగేలా చూసుకునేందుకు రాష్ట్రంలోని జౌళి కార్మిక సంఘాలన్నీ సమైక్యమై పోరాటాన్ని సాగించాలని ఆయన అన్నారు.

ప్రస్తుత సిఫార్సులు కార్మికుల ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా వున్నాయని, ఈ సిఫార్సులు నమలుచేస్తే బడాన్యాయాధుల ఒత్తిళ్లకు లొంగక తప్పదని ఆయన అన్నారు.

ఈ సిఫార్సులు బొంబాయి, అహ్మదాబాద్ జౌళి కార్మికులకు మెరుగైన స్థాయిని కలుగజేయగా యీ సిఫార్సులు ఒకేరకమైన డి.ఎ. గ్రాట్యుటీ పనిగంటల లాభాలు బోనస్ వర్తింపజేస్తున్నాయని ఆయన అన్నారు.

వేజ్‌బోర్డు సిఫార్సులను అమలు చేయడానికి కార్మికులంతా సమైక్యంకావలసిందిగా శ్రీ రామ్ కోరారు.

బొంబాయి ప్రాంతంలో భూకంపములు

బొంబాయి, మే 26

బొంబాయి ప్రాంతంలో నిన్న నాలుగు సార్లు భూమి కంపించినట్లు కొయినా నగర్ అబ్జర్వేటరీ కేంద్రం రికార్డు చేసినదని పోలీస్ హెడ్‌క్వార్టర్సు అందించిన సమాచారంవల్ల తెలుస్తోంది.

అసభ్యపువ్రాతలను శీఘ్రంగా సమర్థించటం గర్హనీయం

మహిళా కార్యకర్తల నిశిత విమర్శ

హైదరాబాద్, మే 25

ఏ సంఘం అయితే మహిళలను గౌరవించదో ఆ సంఘానికి వినాశనం తప్పదనీ, ఒక ప్రాంతం పేరిట నాయకులుగా చెలామణి అయ్యే కొందరు, స్త్రీలను అవమానించడం హర్షించడం చూస్తే ఆ ప్రాంతమును మళ్ళీ పైకి లాగుదామా అదుపాతాళంలోకి, అధఃపాతాళంలోకి, లాక్కుపోతున్నారని గమనించాలనీ, శాసనసభ్యురాలు శ్రీమతి నరోజనీ పుల్లారెడ్డి, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి ఎల్లావ్రగడ సీతాపురి, కార్పొరేషన్ సభ్యురాలు శ్రీమతి బదేకాలా కమేశ్వరి అంగ, ఒక ప్రకటనలో తెలియ జేస్తున్నారు.

వారి ప్రకటనలో ఇలా ఉంది. "రాజధాని లోను, తెలంగాణాలోని ఇతరప్రాంతాలలోను ఆందోళన కారులు గోడలపై వ్రాసిన జుగుప్సాకరమైన అసభ్యమైన, నీచమైనవ్రాతలను, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సమర్థించారని పత్రికలలో చేసుకుచూసి నిర్ఘాంతపోయాము. అంతేకాదు, ఈ అసభ్యమైన వ్రాతలను తుడిచివేసి ప్రజల ప్రతిష్ఠను పునరుద్ధరించుకొన్న నగరపౌరసంఘ అధ్యక్షురాలు, మరొకందరు స్త్రీల సాహసమును అవమానపరిచి అవహేళన చేయటం స్త్రీలకు జరిగిన అవమానానికి ఆయన సమర్థన వదిరెట్లు అవమానకరమైనదో వ్యక్తీకరించినట్లు అయింది. ఆ పత్రికా వార్తలే వాస్తవమైతే ఒక రాజకీయపక్షం తమను వగను తీర్చుకోవటానికి ఎంత అధఃపతితులు, అవుతారో చూడవచ్చు.

"వక్రమైన సంస్కారమునకు, మర్యాదకు హైదరాబాద్ వాసులకు భారతదేశ మంతటిలో కూడా ఒక విలక్షణమైన మంచిపేరు ఉన్నది. అట్టిమేర కేవలం ఒక ప్రాంత స్త్రీలను అవమానిస్తూ, ఈ గోడలపై వ్రాసిన వ్రాతలు, తరతరాలుగా వస్తున్న హైదరాబాద్ నగర ప్రతిష్ఠను గంగపాలు చేసినవి, ఇది తెలంగాణా ప్రజలుగానీ, తెలంగాణా ఆందోళనవారులుగానికీ తీవ్రవ్యథాలను కుళ్ళిపోయిన మన సంస్కారాన్ని ఇనిహ్నములు, ఒక ప్రాంతముయొక్క మనోభావానికి ఇది గర్హనీయమైన విదర్శనము. ఇట్టి వ్రాతలు చూసి బయటివారు రాజధానికి వచ్చినప్పుడు మే నిరంగా అనుకొంటారు. మంచిచెడ్డలు, విదక్షణలేని రాజకీయవేత్తలు అటిలసభ్య వ్రాతలను సమర్థించేముందు తమ భార్యలను గురించి, అక్కచెల్లెళ్ళను గురించి, తల్లులను గురించి ఇతరులు ఇలా వ్రాసినట్లయితే వారు ఎలా బాధపడతారో ఒక్కసారి పరిశీలించి పుండవలసింది. ఇట్టివర్యలవల్ల రాజకీయంగా వారికి జరిగిన పరిణామాలు దేవుడెరుగు. తెలంగాణా ప్రజలకు జరిగిన హాని, వచ్చిన అప్రతిష్ట, తరతరాలవరకు చెరగనుండా చేశాయనిమటుకు చెప్పకతప్పదు."

మరో 24 మంది ప్రముఖ మహిళల ఖండన

డాక్టర్ చెన్నారెడ్డి నగరంలో గోడలపై వ్రాయబడిన అసభ్యపువ్రాతలను సమర్థించడం ఇటీవలి కాంగ్రెసేతర సభ్యురాలు, ఒక మాజీ శాసనసభ్యురాలుతో సహా 24 మంది సంఘ సేవా మహిళా కార్యకర్తలు నేడు తీవ్రంగా, ఖండించారు.

ఏ వ్యక్తి అయినా, అందులోను డాక్టర్ చెన్నారెడ్డివంటి బాధ్యత వహించదగిన నాయకులు ఇట్టి వ్రాతలు సమర్థిస్తారని ఎవరూ వూహించలేదు. ఈ వ్రాతలతో నగరంలో పౌరులందరికీ సిగ్గుతో తలవంపులు అయినవి అని వారు పేర్కొన్నారు.

ప్రజాసమితి మాజీ అధ్యక్షులు శ్రీ మదన మోహన్ శ్రీ కొండాలక్ష్మణ్, ఈ వ్రాతలను తీవ్రంగా ఖండించారు. వాటిని తుడిచివేసేటు మూడగలమని కూడా వారు వాగ్దానం చేశారు. ఇట్టి వ్రాతలు మన నాగరికతకు చెరగని మచ్చలని కూడా వారిద్దరూ పేర్కొన్నారు.

డాక్టర్ "చెన్నారెడ్డి ఈ వ్రాతలను ప్రజల మనోభావాల పేరా వ్యక్తీకరణ అనీ, ఇది ప్రజాస్వామికమైన చర్య అనీ భావిస్తే అది వారి శీలాన్ని బట్టియలు చేస్తున్నదే అని వారు ప్రకటించారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి రజనీదేవి, శ్రీమతి సుశీలారావర్మ, శ్రీమతి బదేకాలక్ష్మి, శ్రీమతి కమలా శ్రీవాస్, శ్రీమతి జలీ ప్రాంత్ వున్నారు.

కాంగ్రెస్ ఎం ఎల్. ఎల బహిష్కరణ

[1వ పేజీ తరువాయి]

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం తీవ్ర సంతాపం వెలిబుచ్చింది. తుపానువల్ల జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి, కలిగిన తీవ్ర ఆందోళన వెలిబుచ్చింది.

పార, వైదికారియాలు తుపాన్ బాధితులకు అందించిన తక్షణ సహాయానికి కార్యవర్గం అభినందన తెలియజేసింది.

గ్రామాలు, పంటలు, ఆస్తులు, వస్త్రాలు, పశువులు రూపంలో తక్షణ సహాయం చేయవలసిందిగా దాతలకు విజ్ఞప్తి చేసింది. తుపాన్ బాధితుల సహాయార్థం ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా పౌరులనుకూడా కార్యవర్గం అభ్యర్థించింది.

భూమిని సమీపిస్తున్న అపోలో - 10

హ్యూస్టన్, టెక్సాస్, మే 26

176 గంటల, 21 నిముషాల ప్రయాణానంతరం, అమెరికన్ అంతరిక్ష నౌక అపోలో - 10 భారత కాలమానం ప్రకారం యీ ఉదయం 6.40 గంటలకు భూమికి 1,01,260 మైళ్ళ దూరంలో వుంది భూమి వైపుకు ఆ గంటకు 4834 మైళ్ళ వేగంతో దిగుతోంది.

నేటిరాత్రి 10.22 గంటలకు అపోలో-10 దక్షిణ పసిఫిక్ సముద్రంలో దిగబోతున్నది.

దక్షిణ పసిఫిక్‌లో అనుకూల వాతావరణం

అపోలో-10 దిగవలసిన దక్షిణ పసిఫిక్ సముద్ర ప్రాంతంలో వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

నాగార్ కర్నూలులో సమైక్యతా సభ

(1వ పేజీ తరువాయి)

ఆవేశ, మోజు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

[illegible] ఒకవేళ అధికారాన్ని వదలవలసి వస్తే, తెలంగాణాప్రజల సేవకు అంకితమైన వారికి మాత్రమే తన అధికారాన్ని అప్పగిస్తాను. [illegible] ప్రజల రక్షణకు [illegible] కూడా సరయిన రాజకీయులకు మాత్రం అధికారం కట్టబెట్టబోనని ముఖ్యమంత్రి స్పష్టంచేస్తూ, దేశ ముఖ్, ఆగిర్లా అమానుష పాలనలో తెలంగాణా ప్రజల దైన్యస్థితి ఎలా వుండేదో, వారు ఏ విధంగా దోపుకోబడింది తాను వేరే పనిగట్టుకుని వివరించనవసరం లేదన్నారు.

ఒకవేళ పొరపాటున ఈ మూర్ఖపు శక్తులకు తిరిగి అవకాశం లభిస్తే, ఈసారి తెలంగాణా ప్రజల రక్తాన్ని పీల్చడమే కాకుండా, నాళ్ళ ఎముకల్ని కూడా కరకరా నమిలి మ్రింగేయగలరు అన్నారు.

ప్రత్యేకతెలంగాణా రాష్ట్రంకోసం ఆందోళన చేస్తున్నవారికి పాలనా సౌకర్యాల పేట్ల, ఆకలిలో అలమటించే లక్షలాది ప్రజల పట్ల ఎటువంటి ఆసక్తి లేదని, పదవీ వ్యామోహంతోనే ఆందోళన చేస్తున్నారని అన్నారు.

రాజకీయ ఆత్మాతనం చేస్తున్న నైరాశ్య పూరితులైన రాజకీయవేత్తలు ఈ తెలంగాణా ఉద్యమంలో చేతులు కలుపుతున్నారన్నారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, తెలుగు మాట్లాడే ప్రజల పుట్టుపూర్వోత్తరాలను వివరించారు. తెలుగు ప్రజల భవితవ్యం ఏక రాష్ట్రంలోనే ఇమిడి వుంటుందన్నారు. రాష్ట్రంలో ఒకవైపున కలవాళ్ళకి, లేనివాళ్ళకి మధ్య సంఘర్షణను ప్రజలు ఎదుర్కొంటుంటే, ఆంధ్ర, తెలంగాణా మధ్యవైరుధ్యం రావడం దురదృష్టకరమన్నారు.

కమ్యూనికేషన్ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ప్రసంగిస్తూ, వజీర్ అలీ కమిషన్ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సిఫార్సుచేసిందనే అభిప్రాయాన్ని యువకుల మనస్సులనుంచి తాను తొలగించాలన్నారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఐదేళ్ళపాటు ఆగ్రాటికంగా ఏర్పాటుచేసినట్లయితే రాష్ట్రమే సమంజసమని వజీర్ అలీ కమిషన్ సిఫార్సు చేసిందన్నారు. ఏ నాలుగు సంవత్సరాల సమైక్య ఆంధ్రప్రదేశ్ తరువాత ఇప్పుడు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంగురించి మాట్లాడటం నిష్ప్రయోజనం అన్నారు.

సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ, తెలుగుమాట్లాడే ఆంధ్ర తెలంగాణా ప్రజలంతా కలిసికట్టుగా ఒకే రాష్ట్రంలోవుంటే, మొత్తం రాష్ట్రంలో సహజసిద్ధమైన వనరులను ఉపయోగించుకోడానికి వీలవుతుందన్నారు.

ఆహ్వానసంఘం చైర్మన్, శాసనసభ్యులు శ్రీ మహేంద్రనాథ్ మంత్రులను ఆహ్వానించారు.

సమావేశము జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రత్యేక తెలంగాణావాదాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా ప్రజలకిచ్చిన హామీలను గౌరవం అమలు జరపాలనీ, శాసనసభ్యులు శ్రీ ఎ.ఎస్. గౌడ్ ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

బహిరంగ సభను నిర్వహించేముందు కొందరు ప్రత్యేక తెలంగాణా [illegible] ముఖ్యమంత్రిని నివారించారు. [illegible] నినాదాలు చేశారు. [illegible] లతో తరిమి వేశారు.

బహిరంగసభ పూర్తి అయి, ప్రజలు ఎవరి గ్రామాలకు వారు వెళ్ళిపోతూ వుండగా కొన్ని నిముషాలపై రాళ్ళు పడ్డాయి. పోలీసులు లాఠీఛార్జి చేశారు. 8 మంది గాయపడ్డారు.

నేటి ఉదయం జడ్చర్లలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి అనుకూలురు, ప్రతికూలురకు కొద్ది పాటి ఘర్షణ జరిగింది. తరువాత జరిగిన మరో సంఘటనలో పోలీసులు బాష్పం కల్పించుకుని, 8 రౌండ్లు ఉపయోగించారు.

నలుగురు వ్యక్తులు, ఒక పోలీసులు గాయపడ్డారు

చిన్నచింతకుంట, షాద్‌నగర్, మంథనిలో నేడు అన్ని దుకాణాలు మూసివేయబడ్డాయి.

తుపాను బాధితులకు వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం

వరంగల్, మే 26

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ సురణాలకి, ఆంధ్ర, తమిళ ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన తుపానులో మృతి చెందిన వారికి వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం తెలియజేసింది. ఈ నెల 24 న మున్సిపల్ చైర్మన్ శ్రీ వి. ఉమారెడ్డి అధ్యక్షతన హనుమకొండలోని టౌన్ హాలులో సమావేశం జరిగింది.

సమ్యాది రెండు నిముషాలపాటు మౌనం లేచి నిలుచుని సంతాపం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు.

వరదబాధితులు సహాయ నిధికి [illegible] విరాళం ఇవ్వాలని తీర్మానం [illegible] సమావేశాన్ని నిరవధికంగా వాయిదా [illegible]

తుపాన్ బాధితులకు సహాయ కార్యక్రమం సమన్వయపరచవలసిందిగా గ్రామోద్యోగులకు విజ్ఞప్తి

తెనాలి, మే 26

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ గోనేనే రామేశ్వరరావు యీ క్రింది ప్రకటన చేశారు:

తుపాను బాధితులకుచేసే సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వంతో గ్రామోద్యోగులు అన్నివిధాల సహకరించాలి.

హరియానా శాసన సభ్యుని యిదువుకు [illegible] ఇండిపెండెంటు సభ్యులు పార్టీనుంచి [illegible] నట్లు హరియానా ముఖ్యమంత్రి తెలియచేశారు.

బీడీ కార్మికుల ఘన విజయం

కరీంనగర్ జిల్లాలో 1000 బీడీలకు 18 పైసలు పెంచేందుకు యజమానుల అంగీకారం

కోరుట్ల, మే 26

కరీంనగర్ జిల్లా బీడీ కార్మికులు కూలిరేటు పెంపుకై ఈనెల 7 వ తేదీన సమ్మె ప్రారంభించిన ఫలితంగా ప్రస్తుతమున్న కూలిరేటుపై 1000 బీడీలకు 0-18 పైసలు పెంచుటకు యజమానులు ఈనెల 9 వ తేదీన అంగీకారాని కొచ్చారు.

కూలిరేటు పెంపుదల విషయమై జిల్లా బీడీ కార్మిక సంఘం గత నెలలో కృషి చేసింది.

కానీ యజమానులు కూలి పెంచుటకు సిద్ధంకాకపోవుటచే కార్మికులు సమ్మె పోరాటానికి సమాయత్తం కావాలని గత నెల 15 రోజులు నుండి తీవ్రంగా కృషిచేసి ఈనెల 7 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు.

ఈనెల 9 వ తేదీన యజమానులు పై అంగీకారానికొచ్చారు.

ఈ అంగీకారం ప్రకారం జిల్లాలోని పెట్టువల్లి, కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్ల పట్టణాలలోని కార్మికులకు 1000 బీడీలకు రు. 2-18 కూలి. మిగతా పల్లెలలోని కార్మికులకు రు. 2-08 పైసలు కూలి లభిస్తుంది.

ఈ పెంపుదల ఈనెల 1 వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. ప్రభుత్వం కనీసవేతన రేటును నిర్ణయించేవరకు యిది అమలులో వుంటుంది.

ఈ నిర్ణయాన్ని యజమానుల తరపున శ్రీ అబ్దుల్ రహమాన్ బ్రదర్స్ (బ్రదర్స్ బీడీ యజమాని) ఈ నెల 9వ తేదీన జరిగిన కార్మికుల సమావేశంలో తెలియజేశారు. సమావేశానికి దేశీయ బీడీ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ రాంధాయి, దార్జాయి బీడీ ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ పి. లింగన్నలు హాజరయ్యారు. సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ప్రభాకర్. యజమానులు కూలిరేటు పెంచినందుకు కార్మికుల తరపున తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్మికులు సమ్మెను విరమిస్తారని ప్రకటించారు.

సత్యనారాయణరెడ్డి స్మారకభవన నిధికి రు. 1000లు సేకరణ

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎన్. సత్యనారాయణరెడ్డి ఆకస్మిక మృతికి కరీంనగర్ జిల్లాకోరుట్లలో జరిగిన సమావేశంలో బీడీకార్మికులు శ్రద్ధాంజలి ఘటించారు.

హైదరాబాద్‌లో నిర్మించనున్న శ్రీ సత్యనారాయణరెడ్డి స్మారకభవనానికిగాను [illegible] 1000 రు విరాళం కార్మికులనుండి సేకరించి నిర్ణయించారు.

రాజ్యసభలో కాంగ్రెస్ బలం తగ్గే అవకాశం

న్యూఢిల్లీ, మే 26

1970 ద్వైవార్షికఎన్నికలలో రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ బలం ఇంకా తగ్గిపోనున్నది. అయితే 1972 వరకు మెజారిటీ మాత్రం తగ్గే అవకాశం లేదని పి. టి. ఐ. వార్తా సంస్థ తెలుపుతున్నది.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు 1970 మార్చిలో పూర్తి కానున్నవి. 55 మంది కాంగ్రెస్ సభ్యులలోనూ 78 మంది (నలుగురు నామినేటెడ్ సభ్యులతోసహా) రిటైర్ అవుతారు.

ఐదు రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికల తదుపరి మొత్తం రాష్ట్రాలలో ప్రస్తుత పార్టీ బలాల ప్రాతిపదికపై కాంగ్రెస్ 39 స్థానాలను గెలుచుకోగలుగుతుందని అంచనా వేయబడుతున్నది. అంటే 16 స్థానాలను కోల్పోతుంది.

1972 లో భర్తీ చేయవలసిన స్థానాల ఫలితాలు సార్వత్రిక ఎన్నికలపై ఆధారపడి వుంటుంది.

240 మంది సభ్యులుగల రాజ్యసభలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 145 మంది సభ్యులున్నారు. ఎనిమిది స్థానాలు భర్తీగా వున్నవి. వాటిని త్వరలో భర్తీ చేస్తారు. బెంగాల్ నుండి ఆరుగురు, ఉత్తరప్రదేశ్ నుండి ఇరువురు ఎన్నిక కావలసివుంది.

1970 ద్వైవార్షిక ఎన్నికల తదుపరి కాంగ్రెసు బలం 130, ప్రతిపక్షాలు, ఇండిపెండెంట్ల బలం 98 వుండగలదు. మరో 12 మంది నామినేటెడ్ సభ్యులుంటారు.

1970లో రిటైర్ అయ్యేవారిలోమంత్రులు శ్రీయుతులు బి. కె. గుజ్రాల్ (పంజాబ్), ఎస్. చంద్రశేఖర్ (తమిళనాడు), శ్రీయుత జహానారా జైపాల్‌సింగ్ (బీహార్) వున్నారు.

ముగ్గురు ప్రతిపక్ష గ్రూపుల నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు) దయాభాయ్ పటేల్ (స్వతంత్ర), ముల్కా గోవింద్ రెడ్డి (పి. యు. సి) రిటైరు కానున్నారు.

1970 ఎన్నికలలో రాష్ట్రాలవారీగా [illegible] స్థానాలు — ఆంధ్రప్రదేశ్ - ఆస్సాం - 2, బీహార్ - 8, గుజరాత్ - 4, హర్యానా - 1, కేరళ - 3, మధ్యప్రదేశ్ - [illegible], తమిళనాడు - 6, మహారాష్ట్ర - 6, మైసూర్ - 4, ఒరిస్సా - 3, పంజాబ్ - 3, రాజస్థాన్ - 3, ఉత్తర ప్రదేశ్ - 11, పశ్చిమ బెంగాల్ - 5, జమ్మూ - 2, పంజాబ్ - 1, హిమాచల్ ప్రదేశ్ - 1.

మునగపాకలో ఆటల, నాటికల పోటీలు

మునగపాక, మే 26

విశాఖజిల్లా, అనకాపల్లి తాలూకా మునగపాక 'గ్రామీణ యువజన మందిరం' సర్వసత్య సమావేశం ఈనెల 18 వ తేదీన శ్రీ వెంకటరమణ అధ్యక్షతన జరిగింది.

మందిర ద్వితీయ వార్షికోత్సవం ఆగస్టు 15 వ జరుపుటకు ఆ సందర్భంగా ఆటల, నాటికల పోటీలు నిర్వహించుటకు ఈ సమావేశం తీర్మానించింది.

చెకుముకు, బాల్‌డామింటన్, చదరంగం క్యారమ్స్, వ్యాసరచన, నాటికలు, ఏకపాత్రాభినయం పోటీలు ఎలమంచిలి, కశింకోట పంచాయితీ సమితుల యువకులకు మాత్రమే నిర్వహించబడుతాయి.

సర్పవరం దావులో రెండు శవాలు

కాకినాడ, మే 26

ఇక్కడకు 2 మైళ్ళ దూరంలో సర్పవరం సమీపంలో రోడ్డు ప్రక్కగా రెండు పురుష శవాలు, ఒక స్త్రీకలు పడివుండటం గమనించబడాయి.

రాత్రి సమయంలో ఏదో మోటారు బండి ఏదుగా పోవటం వల్ల యీ దుర్ఘటన జరిగిందని అనుమానిస్తున్నారు.

ఈ సందర్భంగా పోలీసువారు పరిశోధించి విశాఖపురంలో ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. డ్రైవరు కన్పించుటలేదు (ఫ్రీ.)

కాశ్మీర్ కాంగ్రెసు నాయకుల విభేదాలు పరిష్కారం

శ్రీనగర్, మే 26

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్, శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం మధ్య విభేదాలను పరిష్కరించటంలో హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రయత్నాలు ఫలించినట్లు తెలుస్తూంది.

ముఖ్యమంత్రివర్గానికి, కాశ్మీరు వర్గానికి మధ్య విభేదాలను పరిష్కరించడానికి చవాన్ నిన్న యిక్కడకు వచ్చారు.

చవాన్‌తో చర్చలు జరిపిన అనంతరం శ్రీ ఖాసిం ఒక ప్రకటన చేస్తూ శ్రీ సాదిక్ నాయకత్వాన్ని సవాల్ చేసేందుకు ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని పేర్కొన్నారు.

తెనాలి-మంగళగిరి రోడ్డులో గండ్లు

పూడ్చడంలో ఇంజనీరింగ్ అధికారుల కృషి

మంగళగిరి, మే 2

తెనాలి-మంగళగిరిరోడ్డుకో చింతలపూడి వద్ద పడిన 35 అడుగుల వెడల్పు గండి ఈ నెల 22 వ తేదీన ఇంజనీరింగ్‌శాఖ అధికారులు విశేష కృషితో పూడ్చారు.

పెద్దవడ్లపూడివద్ద 4 అడుగుల లోతు పడిన రెండు గండ్లను పూడ్చడానికి తెనాలి డివిజన్ రహదార్ల, భవనాలశాఖ అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ ఎస్. జహీర్‌అహ్మద్, తెనాలి పూడ్చు సెక్షన్ సూపర్‌వైజర్ శ్రీ దేవరపల్లి మస్తాన్‌రావు, టెక్నికల్ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ సత్తార్‌లు కృషిచేశారు.

ఈ కార్యక్రమంలో పెదవడ్లపూడి పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పనిచేశారు.

మంగళగిరిలో చౌకడిపోల ఏర్పాటుకై విజ్ఞప్తి

మంగళగిరిలో చౌకడిపోలు ఏర్పాటుచేసి, వాటిద్వారా ప్రజలకు బియ్యం, తదితర నిత్యజీవితావసర వస్తువులను సప్లయి చేయాలని అధిక ధరలను అరికట్టాలని ప్రభుత్వాధికారులను కోరుతూ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా పేర్కొన్నారు:

5 రోజులుగా ప్రజాజీవితాన్ని స్తంభింపచేసిన పెనుతుపాను తగ్గిన తర్వాత ప్రజలు మామూలు కార్యక్రమాలకై యిప్పుడిప్పుడే ప్రయత్నాలు ప్రారంభించుతున్నారు.

ఈ తుపాను మూలంగా నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెంచివేశారు. తుపాను నష్టాలకుతోడు పెరిగిన ధరలు పేద ప్రజల్ని మరీకృంగదీస్తున్నాయి.

నూనె దగ్గర నుండి ఉప్పువరకు అన్ని ధరలు పెరిగాయి. మార్కెట్‌లో బియ్యం దొరకక ప్రజలు చాలా అవస్థ పడుతున్నారు.

అంబికపల్లి అగ్రహారంలో దొంగతనాలు

రామచంద్రపురం, మే 26

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా అంబికపల్లి, అగ్రహారంలో యిటీవల విపరీతంగా దొంగతనాలు జరుగుతున్నాయి.

గ్రామ మునసబుగారింట్లో ఈనెల 14వ తేదీన దొంగలు పడి బట్టలు, యితరత్తి సామాన్లు, బియ్యం దొంగిలించుకుపోయినట్లు తెలుస్తున్నది.

అదేరోజున [illegible] చోడవరం [illegible] దొంగతనాలు సాగిస్తున్న దొంగల ముఠాలను పట్టుకొని తగినట్టు శిక్షించాలని స్థానిక ప్రజలు పోలీసు అధికారులను కోరుతున్నారు. (పి. వి.)



శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక విగ్రహాన్ని కృష్ణదేవుపేటలో ఆవిష్కరించినప్పటి దృశ్యం.

సీతారామరాజు విగ్రహావిష్కరణ

కృష్ణదేవుపేటలో శ్రీ గాంధుల్లు దొరచే

నర్సీపట్నం, మే 26

విశాఖజిల్లా నర్సీపట్నం తాలూకా పాత కృష్ణదేవుపేట గ్రామంలో ఈ నెల 12వ తేదీన విప్లవ వీరుడు శ్రీఅల్లూరి సీతారామరాజు స్మారక విగ్రహాన్ని విప్లవ వీరుడు శ్రీ గాంధుల్లుదొర ఆవిష్కరించారు.

శ్రీ సీతారామరాజు కృష్ణదేవుపేట గ్రామంలో అనుగుపెట్టిన రోజుల్లో ఆయనకు ఆదరణనిచ్చిన శ్రీ చిటికెల దాస్కాడుగారి కుమారుడు శ్రీ భక్తవత్సలరావు శిలావిగ్రహాన్ని చిత్రించారు.

సీతారామరాజును బ్రిటిషు ముష్కరులు కాల్చి చంపినపిమ్మట కృష్ణదేవిపేటగ్రామంలో పంచాయితీ జరిపించిన సందర్భంగా తీయబడిన ఫోటో ఆధారంగా శ్రీ భక్తవత్సలరావు యీ విగ్రహాన్ని చిత్రించారు.

విగ్రహావిష్కరణ అనంతరం శ్రీ గాంధుల్లుదొర అధ్యక్షతన స్మారకసభ జరిగింది.

బ్రిటిష్ వ్యతిరేక విప్లవకారుడు సీతారామరాజు నాయకత్వాన తాను తన సోదరుడు గంటన్న మిగిలిన సహచరుల సాహసకృత్యాలను ఆయన వివరించారు.

సీతారామరాజుచూపిన ధైర్యసాహసాలను కొనియాడారు. పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఇంగువరామన్నపడాల్ సోదాహరణంగా వివరించారు.

పిదప శ్రీ మేకా సూరిదాబు మాట్లాడుతూ తెల్లదొరల పాలనలో ప్రజలను భరించిన నిస్కృష్టమైనపరిస్థితులనుండి అవమానాలనుండి విముక్తికి అల్లూరి సీతారామరాజు వెతికిన మార్గం, ప్రజల మనోభావాలను అర్థయనం చేయుటలో ఆయనచేసిన నిర్మాణాత్మకమైన కృషి గూడుసీయమైన వ్యూహం గురించి వివరిస్తూ దేశంలో నానాటికి పెరిగిపోతున్న దరిద్రానికి, పీడనకు వ్యతిరేకంగా శ్రమజీవులు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తిచేశారు.

నాడియా జిల్లాలో మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీల ఘర్షణ

కలకత్తా, మే 26

నాడియా జిల్లాలోని రణఘాట్‌లోని కూపర్స్ కాండ్‌వద్ద విన్న మార్క్సిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. శుక్రవారం ప్రకటన ప్రకారం గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి చేర్చారు.

నిన్నటివరకు మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలకరు ఆస్పత్రిలో మరణించడంతో ఈ ఘర్షణ ప్రజ్వరిల్లింది. మరోకార్మికునిపై ఘర్షణ జరిగిన పరిణామంగా కత్తిపోటుకుగురై ఆ కార్మికుడు మరణించాడు.

పరిస్థితి ప్రమాదకరంగావున్నట్లు తెలియవచ్చింది. అయితేముందు జాగ్రత్తదృష్ట్యా అదనపు పోలీసుబలగాలను ఆ ప్రాంతానికి పంపారు.

రాష్ట్ర సహకారమంత్రిణి శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూనిస్టు) మత్స్యశాఖామంత్రి శ్రీ ప్రభాకరరాయ్ (మార్క్సిస్టు) కలకత్తా నుండి ఆ స్థానానికు వెళ్ళారు.

అక్కడ వారు జిల్లా అధికారులను కలుసుకున్నారు. పట్టణంలో ఉద్రిక్తతను తగ్గించడానికి వారు స్థానిక నాయకులతో కూడా చర్చలు జరిపారు.

రాజమండ్రి వార్తలు

సత్యనారాయణరెడ్డి సంతాపసభ

రాజమండ్రి, మే 26

స్థానిక ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి సంస్మరణార్థం ఈ నెల 13 వ తేదీన శ్రీపాట్టాభిరాములు గ్రంథాలయంలో సంతాపసభ జరిగింది. సభకు శ్రీ వి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

పట్టణంలోని కార్మికసంఘాల ప్రతినిధులు, కార్మికులు యీసభకు హాజరైనారు.

పట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ హక్ జాఫారావు సభ ఉద్దేశాన్ని వివరించారు.

శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి కార్మికవర్గానికి చేసిన బహుముఖ సేవలను వివరిస్తూ ట్రేడ్ యూనియన్ ప్రముఖ నాయకుడిగా కొనియాడారని, ఆయనలేని లోటును తీర్చాలని, ఆయన పేరుతో హైదరాబాద్‌లో నిర్మిస్తున్న స్మారక భవనానికి పట్టణంలోని కార్మికులు విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేస్తూ శ్రీయుతులు పెద్దిరెడ్డి ముత్యాలు, కొట్టాపు లక్ష్మణస్వామి, జంపా వంద్రరావు, వాడూరి కన్నయ్య, అంబళ్ళ సూర్యారావు, కొయ్యాన అప్పారావు, పట్టి అప్పలస్వామి నక్కిన సూర్యారావులు, కోరారు.

తర్వాత శ్రీ వి. వి. రమణయ్య మాట్లాడిన అనంతరం శ్రీ సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు.

వెజిటబుల్ రిటైల్ మర్చంట్స్ భవన ప్రారంభోత్సవం

గణపతి వెజిటబుల్ రిటైల్ మర్చంట్సు అసోసియేషన్‌వారు రు. 23000 లతో నిర్మించుతున్న కార్యాలయానికి ఈనెల 18న ప్రారంభోత్సవం జరిగింది.

ప్రారంభోత్సవ సభకు శ్రీ పోతులు వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో పదవుడు వక్తలు మాట్లాడుతూ రాజమండ్రిలో కూరగాయల మార్కెట్టును నిర్మించవలసిన అవసరాన్ని వివరిస్తూ, వెంటనే మున్సిపల్‌కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజమండ్రి కళానిధి 11 వ వార్షికోత్సవం

రాజమండ్రి కళానిధి 11వ వార్షికోత్సవం ఈ నెల 17 వ తేదీన స్థానిక ఎన్. జి. ఓ. హాలులో సినీ నిర్మాత, సంగీత దర్శకులు శ్రీ తాతినేనిరామారావు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ జాబాడి వెంకటేశ్వరరావు సినీ దర్శకుడు, శ్రీ బి. విప్రసాద్‌కు మూడవ పర్యాయిఉత్తమ సంస్థ తరఫున సన్మానించారు.

సినీనటి నిర్మాత శ్రీమతి అంజలీదేవి ఈ సంస్థ కృషిని ప్రశంసించారు.

తర్వాత శ్రీ బత్తుల మల్లికార్జునరావు ప్రసంగించారు.

'కాంక్రీట్ శిక్షణా కేంద్రం' ప్రారంభోత్సవం

ఎ. సి. సి. సిమెంటు కంపెనీవారి ఆధ్వర్యాన యిక్కడి కంటరి సత్రంలో నడుపబడే 'కాంక్రీట్ శిక్షణా కేంద్రానికి ముఖ్యఅతిథి చైర్మన్ శ్రీ పోతు వీరభద్రరావు అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిగింది.

శ్రీ దక్షా వీరభద్రరావు స్వాగతం చెప్పారు.

శ్రీ సి. రాజగోపాలరావు మాట్లాడుతూ ఈ సెంటర్‌లో సిమెంటు తయారీకి సంబంధించిన అనేక విషయాలు పేర్కొనదగ్గవన్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. నాగేశ్వరరావు, సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ మేనేజర్ శ్రీ ఎం. ఆర్. పూజా, చాంబర్ అధ్యక్షులు శ్రీ కొయ్యూరు నాగిరెడ్డి, శ్రీ బోరా వెంకటచిత్తం ప్రభృతులు ప్రసంగించారు.

ఎరువుల వినియోగం అభివృద్ధికి బోర్డు

కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మే 25

ఎరువుల వాడకం అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది.

దేశంలో ఎరువుల వాడకాన్ని అభివృద్ధి చేయుటకు ఈ సంస్థ ఒక పథకాన్ని తయారు చేస్తుంది.

ఎరువుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని 1965 లో శ్రీనివాసన్ కమిటీ సిఫారసు చేసింది. 1968 లో లోకసభ అంచనాల సంఘం కూడా ఎరువుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని సిఫారసు చేయటం జరిగింది.

నాలవ ప్రణాళికాకాలానికి ఎరువులు అధికంగా వుత్పత్తికావలసియుండగా. 1973-74 నాటికి 30 లక్షలటన్నుల నైట్రోజన్ ఎరువుల వుత్పత్తి జరుగాయి. ప్రస్తుతం దేశంలో 6 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువులు మాత్రమే వుత్పత్తి జరుగుతున్నాయి.

ప్రస్తుతం దాదాపుదేశం 10 లక్షల టన్నుల ఎరువులను విదేశాలనుండి దిగుమతి చేసుకుంటుంది.

ఎరువుల వాడకాన్ని అభివృద్ధిపరచే నిమిత్తం రైతులకు దుకాణాలనుయిచ్చే ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ప్రభుత్వోద్యోగుల కన్వెన్షన్ ప్రారంభోత్సవం

ముత్తేశ్వరంలో

ముమ్మిడివరం, మే 26

ముమ్మిడివరం సమితిలోని ఉపాధ్యాయులు, తదితర ప్రభుత్వోద్యోగుల సౌకర్యార్థం ముత్తేశ్వరం మండల్ సర్వెంట్స్ కన్వెన్షన్ మర్చంట్-ఆపరేటివ్ స్టోర్సు ఈ నెల 8 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది.

ప్రారంభోత్సవ సభకు శ్రీ వై. విశ్వనాథం అధ్యక్షత వహించారు.

నామినేట్ చేయబడిన 7 గురు డైరెక్టర్లు సుండి కాకుండా శ్రీ జి. సుబ్బారావు అధ్యక్షులుగానూ, శ్రీ కె. నరసింహమూర్తి ఉపాధ్యక్షులుగానూ, శ్రీ జి. ఆంజనేయులు కార్యదర్శిగానూ, ఎన్నుకోబడ్డారు.

గుంటూరు

మార్కెట్టు యార్డు దుస్థితి:

వాణిజ్య మండలి ఉపాధ్యక్షుల వివరణ

గుంటూరు, మే 26

గుంటూరు మార్కెట్ యార్డులో తుపాను బీభత్సంవలన 20 లక్షల విలువగల మిరపకాయలు ధ్వంసంకావడం జరిగింది. మార్కెట్టు యార్డుకు ఈ స్థలం అనువైనదికాదని వ్యాపారస్తులు రైతులు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విషయంలో ప్రభుత్వం యొక్క మందగమనం దుస్థితిమే ఈ విషాద ఫలితాలకు దారితీసిందని గుంటూరు వాణిజ్య మండలి ఉపాధ్యక్షులు శ్రీ పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుత మున్న గుంటూరు మార్కెట్ యార్డు మద్రాసు ట్రంకురోడ్డు, మూర్లరోడ్ల మధ్య నున్నది. ఇదిదాలా పల్లపు ప్రాంతం. "ఈ స్థలం మార్కెట్ యార్డుకు అనువైనదేకాదనీ, క్రయ విక్రయాలకు కూడా కాదనీ, రైతులు సరకులు గానీ, ఎవరివైనా గాని గోదాములో సురక్షితంగా ఉండడానికి వీలు కాదనీ, వర్షములకు, వరదలకూ, అగ్ని భయాలకు అన్నిటికీ అలవాలమైనదనీ, అందువల్ల రక్షణ లేదనేది సుస్పష్టం."

ఈ ప్రమాదములు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మార్కెట్ల సమన్వయశాఖవారు అమలులోకి రావలసియుండని తెలిసి 1965 వ సంవత్సరమునుండి ఇప్పటి మిర్చి వర్తకసంఘం వారు వారిప్రయత్నపు ప్రతిపాదనలో రాయవారము లలో మార్కెట్టు స్థలవిస్తీర్ణాన్ని గూర్చిస్థలము రక్షణ గట్టుపనిగానూ, పెరకగానూ, కేంద్రములో కూడలిగానుండేవిగాను నిర్ణయం చేయమని అడుగుచూనే ఉన్నారు.

గతంలో వరద ప్రమాదం సంభవించి రైతులు, వ్యాపారస్తులు యార్డులో నష్టపోయారు. ఆ విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి తెలుసు. కాని అప్పటి నుండి జాగ్రత్త చేయక, స్థల నిర్ణయం చేసి వర్షాగోదాములూ కట్టడానికి ఉద్యుక్తులు కాలేదు. చోనీ కమిటీను వ్యాపారస్తులకైనా లాంగ్‌టరమ్ లీజుకిచ్చి తమ స్థలం చూపించి బిల్డింగులు కట్టనివ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం వారి ఉద్దేశ్యమేమిటో తెలియచేయలేదు. ఎన్ని రోజులున్నా చూస్తామంటారేగాని వారి నిర్ణయాలు బయటికిరావు. ఇంతలో రైతులు, వ్యాపారస్తులు, వరద ప్రమాదాలవల్ల నష్టపోయిన లక్షలాది మిర్చి సరుకును నష్టపరిహారం చెల్లించాలని రైతులకు, వ్యాపారస్తులకు రక్షణ కల్పించవలసిందిగాను విన్నవించుతున్నారు.

మిర్చి చెక్కులు 5 నుండి 6 వేలు, వ్యాపారస్థుల చెక్కులు 12 లేక 13 వేలు వరకు తాకిడికి నష్టపడ్డాయి. వీటి విలువ కనీసం 20 లక్షలుంటుంది. మరి యీ నష్టానికి ఎవరు బాధ్యులు? ప్రభుత్వంవారు వారిని తప్పుపట్టి మాని రైతులు, వ్యాపారస్థుల శ్రేయస్సు కాంక్షించి సత్వరంగా నిర్ణయాలు చేయాలి. ఈ నిర్ణయాలు తీసుకోనే ముందు మార్కెట్ యార్డులో మార్కెటింగు పథకాలు క్రింద ఎందుకు నిర్మించారో మనవమాత్రుడు.

రైతులు అవగాహన కష్టించి పనిచేసి, పండించిన పలహారానికి తగు ధర రాబట్టుకోవడానికి వీలుగా యార్డులోనికి తీసుకువచ్చి నిల్వ చేయడానికి వీలుగా గోదాములు, ఇతరసదుపాయాలు కల్పించడానికే సరుకులు వెంటనే అమ్ముకోలేని పరిస్థితులు వచ్చినప్పుడు వారికి లోను సదుపాయాలు కూడా ఆ పథకం క్రిందనే అమలుపరచడం పట్టం ఉద్దేశ్యం. ఈ అన్ని సదుపాయాలు అటుంచి, సరియైన గోదాము సదుపాయాలు కూడా లేకపోతే రైతుల కొరకు ఉద్దేశించబడిన మార్కెటు యార్డులు నిష్ప్రయోజనం. పండించిన సరుకులు వరదపాలై తేమగా అని కొన్న వ్యాపారస్తులు నష్టపోతూ ఉంటే మన పట్టాన ఆనవరం.

ఇటీవలే మార్కెట్ల సమన్వయ చట్టం అసెంబ్లీలో ప్యాసయిన, కమిటీలను నిర్ణయించారు. వీటి నిర్వహణకు కమిటీలు అధ్యక్షులను నియమించారంటున్నారు. వారన్నా ఈ కష్టములు చూచి, మార్కెటింగు విధానం సరిగా అమలుచేసేట్లు, ముఖ్యమంత్రి వ్యవసాయాభివృద్ధి తిమ్మారెడ్డి తగుచర్యలు తీసుకోవాలనీ, ఇటీవల వరదలవల్ల నష్టపోయిన లక్షలాది మిర్చి సరుకును నష్టపరిహారం చెల్లించాలని రైతులకు, వ్యాపారస్తులకు రక్షణ కల్పించవలసిందిగాను విన్నవించుతున్నారు.

రేడియో

బుధవారం మే 28

శక 1891 ★ జ్యేష్ఠ 7

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - నామావళి; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పాలం పనులు; 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె; 7.45 హిందీ పాఠము; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 హైదరాబాద్‌వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం - శ్రీలత 1.30 అం. వా: 1.40 వనితా పంటలు; 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన - సమాప్తి.

సాయంత్రం: 5.30 వీణ - వి. రామారావు; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వార్తా బృందం; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 మధురవాణి - హిందీలో కార్యక్రమం; 6.45 తెలుగుదాటు; 7.00 తె. వా: 7.15 పంటసీమలు; 7.45 మనోరంజకం ఇంటింటికి; 8.15 కల్పలత; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 లయవిన్యాసం; 9.30 జాతీయ కార్యక్రమం. పి. శిలి; 9.45 లలిత సంగీతం; 10.00 వి. రామారావు - వీణ; 10.30 అం. వా; 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 షేక్ హుస్సేన్: క్లారినెట్; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 ఉమాశ్రీనివాసన్; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 మహిళా సమాజం; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామసీమలు; తరలు, వాతావరణము; 7.00 తె. వా: 7.15 తెలుగుదాటు; 7.30 చిత్రసీమ; 7.45 మనోరంజకం ఇంటింటికి (నాటిక); 8.15 ఉమా శ్రీనివాసన్; 8.45 నిరుద్యోగ సమస్య - ఇంజనీర్లు (సంగీతం); 8.45 హిం. వా: (కడప, విశాఖపట్టణాలు మాత్రం); 9.00 అం. వా: 9.15 నడుస్తున్న వర్తిత: 9.30 జాతీయ కార్యక్రమం; 9.45 లలితసంగీతం; 10.00 షేక్ హుస్సేన్: క్లారినెట్; 10.30 అం. వా: 10.35 వరణ సూచన - జన గణ మన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాం 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సాం 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాం5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా: 6.45 సుగమ సంగీతం; 7.00 దినకరకైశికి; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రవళి: 2.10 తె. వా: 2.20 సుగమసంగీత; 2.30 యూనస్ హుస్సేన్ ఖాన్; 2.50 సుగమసంగీత; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ కార్యక్రమము; 8.30 సుగమ సంగీత; 8.45 హిం. వా: 9.00 చిత్రవళి: 9.15 తె. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 ఎస్. పి. నరసింహ; యెయిరిన్; 10.30 జనగణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి: కారదా భుజంగస్తోత్రం - సి. బి. శ్రీనివాస్; 7.30 పాటలు; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం 1.30 అం వా: 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

సాయంత్రం: 5 30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం. వా: 6.05 ప్రా

విశాలాంధ్ర

1969 మే 27 మంగళవారం

మరో ఘనవిజయం

చంద్రలోక యాత్రలో మానవుడు మరో ఘన విజయం సాధించాడు.

అపోలో-10 యాత్రికులు చంద్రమండలానికి దాదాపు 3¼ మైళ్ళ వరకు వెళ్ళారు. చంద్రునిపై కాలూనటానికి ఏ స్థలం అనువైనదో తెలియజేసే, పెక్కు ఫొటోలను తీశారు. చంద్రుని చుట్టూ పెక్కుసార్లు పరిభ్రమణం చేశారు. తిరిగి దిగ్విజయంగా భూమి మీదకు వస్తున్నారు.

ఈ పత్రిక పాఠకుల చేతుల్లో ఉండేసరికి, పసిఫిక్ మహాసముద్రంలో నిర్ణీత స్థలంలో అపోలో యాత్రికులు సురక్షితంగా దిగారనే వార్త కూడ వెలువడుతుంది.

చంద్రమండల యాత్రలో అఖరు ఘట్టంకూడా ముగిసింది. ఇక అపోలో 11 ప్రయోగంద్వారా, జులైలోనో లేక ఆగస్టులోనో, అంతరిక్ష యాత్రికులు చంద్రునిపై కాలూనటమే తరువాయి.

ఈ విజయం సాధించింది అమెరికన్లు. ఐనా ఇది ఏ ఒక్క దేశం విజయమో అనటంకంటె, యావత్ మానవజాతి విజయం అనటమే సబబు.

చంద్రమండలాన్ని గురించి, ఇతర గ్రహాల నుంచి తెలుసుకోవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయి.

అక్కడ జీవరాశి అసలు ఉన్నదా? ఉంటే భూమిపైగల జీవరాశి వంటిదా? లేక తద్భిన్నమైనదా? మానవులు సురక్షితంగా ఈ గ్రహాలతో రాకపోకలు జరపవచ్చునా? భూమిలో లేని ఖనిజాలు, తదితర పదార్థాలు అక్కడ ఉన్నాయా?

ఇవన్నీ సమస్యలే. ఇంకా ఎన్నో సమస్యలు.

ఎన్ని సమస్యలైనానరే, కాలక్రమేణ మానవుడు తన విజ్ఞానం ద్వారా తెలుసుకోగలడన్న వాస్తవం నేడు ఈ పరిశోధనల ద్వారా రుజువౌతున్నది.

"There is nothing Unknowable in the Universe but only Unknown" అని ఒక ప్రముఖ తత్వవేత్త అన్నారు. "ఈ విశ్వంలో మానవుడు తెలుసుకోలేనిది అంటూ ఏదీలేదు. ప్రస్తుతానికి తెలియనివి మాత్రమే కొన్ని ఉన్నాయి." అనంతమైన విజ్ఞాన విజిగీషా పథంలో ఈ విజయం ఒక ముందడుగు.

ఆధునిక విజ్ఞాన పరిశోధనలన్నీ ఈ హేతువాద తాత్విక దృష్టిని మానవులలో కలిగించటానికి తోడ్పడాలి.

గ్రహాంతరయానాన్ని మానవుడు ఒకవైపున సాధిస్తూనే, [illegible] మాత్రం పరస్పరహననకాండను [illegible] గిస్తూనే ఉన్నాడు. ఇది ఎంతో వైక్లబ్యాన్ని కలిగించే [illegible] తరం.

విజ్ఞాన పరిధి విస్తృతమైన కొద్దీ పాతసమస్యలను కొత్త రీతిలో ఆలోచించడాన్ని మానవుడు అలవరచుకోవాలి. అదే అసలు విజ్ఞాన ప్రగతి లక్ష్యం. పాతపగలను, కొత్త పరిధిలోకి కూడా మోసుకుపోవటం, విజ్ఞానం కాదు అజ్ఞానం.

అమెరికా, రష్యాలు రెండూ గ్రహాంతర యానంలో పోటాపోటీలతో కృషి సాగిస్తున్నాయి. ఇందులో ఎవరు మొదటగా చంద్రునిపై కాలూనుతారో చెప్పలేము. ఆ ప్రత్యేకత ఎవరికి దక్కినా, అది రెండో వారికి ఓటమి మాత్రంకాదు. ఒకరి గెలుపు, తప్పనిసరిగా మరొకరికి ఓటమి కావలెననె సూత్రం వర్తించని వైజ్ఞానిక రంగం ఇది.

సర్వమానవ సౌభ్రాతృత్వానికి, ప్రపంచ శాంతికి, గ్రహాంతరయాన సముపార్జిత విజ్ఞానమూ, విశాల దృష్టి తోడ్పడగలవని ఆశించే హక్కు మానవునికున్నది. ఆ లక్ష్యం నెరవేరటానికి కొంతకాలం పట్టవచ్చు. ఎన్నో అవరోధాలు మధ్యలో రావచ్చు. ఐనా చిట్ట చివరకు అది నెరవేరటం మాత్రం తథ్యం.

కందిమల్లయ్యపల్లె కాల్పులపై న్యాయవిచారణ జరపాలి

ఖచ్చితమైన మృతుల సంఖ్య తేల్చి, బాధ్యులైనవారిని శిక్షించాలని కడప జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానం

కడప, మే 26.

కందిమల్లయ పల్లెలో పోలీసు కాల్పులపై యిప్పటికైనా ప్రభుత్వం బహిరంగ విచారణ జరపాలనీ, ఖచ్చితమైన మృతులసంఖ్యను తేల్చాలనీ, కాల్పులకు బాధ్యులైనవారిని వెంటనే సస్పెండ్‌చేయాలని కోరుతూ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మేధావులు ప్రభుత్వంపై వత్తిడితేవాలని కోరుతూ కడపజిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

కడపజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 16, 17 తేదీలలో శ్రీ జి. సి. వెంకటరెడ్డి అధ్యక్షతన కడపలో జరిగింది.

సమావేశం ప్రారంభానికిముందు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి, డా. జాకిర్ హుసేన్‌ల మృతికి సంతాపసూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

కందిమల్లయ్యపల్లెలో పోలీసమ్మ జాతర సందర్భంగా పోలీసులు ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరపడం, ప్రభుత్వం అనుసరించే దమనకాండకు నిదర్శనమనీ, ఈ కాల్పులపై న్యాయవిచారణ జరపాలనీ కమ్యూనిస్టుసమితి కరపత్రాలద్వారా, జిల్లా పరిషత్తు తీర్మానాలద్వారా పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈశ్వరరెడ్డి ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖద్వారా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చినా, న్యాయవిచారణ జరపకపోవడం క్షమించరాని నేరమని యీ సమితి అభిప్రాయపడుతున్నది.

మరణించిన వారి సంఖ్య 10 మందికి ఎక్కువే

ఈ కాల్పుల్లో మరణించినవారి సంఖ్య అధికార లెక్కలప్రకారం 10 కాదని, అంతకు ఎక్కువే మరణించారనీ జిల్లా ప్రజానీకంలో ఆందోళనగా వుంది.

గాయపడిన వారిని వారి బంధువులు యిండ్లకు తీసుకొని పోవడం, దవిపోయిన తర్వాత ప్రభుత్వానికి భయపడి వారిని దహనం చేయడం జరిగిందని యిన్నటి కన్నదే కొన్ని వార్తలు బయట వడుతున్నాయి.

అలాగే కాల్పులు జరిగిననాడే శ్రీలు కొందరు దవిపోయారని ఆ శవాలను పోలీసులు కన్నించకుండా చేశారని, ప్రజల్లో ఆ నాటినుండే తీవ్రమైన వదంతి వ్యాపించి వుంది.

దానికితోడు ఒంగోలు తాలూకా నుండి ఇద్దరు శ్రీలు. ఒక పురుషుడు తిరుణాలకు వచ్చి కన్పించడం లేదని ఇటీవల వారిబంధువులు ప్రభుత్వానికి రిపోర్టు చేసినట్లుగా తెలియుచున్నది.

ఈ వార్తలన్నీ ప్రజల్లో తీవ్ర ఆలజడిని భయాన్ని కల్గిస్తున్నాయి. ఆనాడు ఏర్పడిన భీతి ప్రజల్లో నుండి యింకా పోలేదు.

ఇంత భీతావహమైన యీ ఘటనపై ప్రభుత్వం యిప్పటికైనా బహిరంగ న్యాయవిచారణ జరపాలని, ఖచ్చితమైన మృతుల సంఖ్యను తేల్చాలని, కాల్పులకు బాధ్యులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రభుత్వాన్ని కోరుతూ టెలిగ్రాంలు, ఉత్తరాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశం తీర్మానం చేసింది.

పెన్షన్లు రద్దు వర్చాలి

కె. సి. కెనాల్ నీరు పొందుతున్న భూములపై ప్రభుత్వం పెన్షన్లు విధించటం అక్రమమనీ, పైయిచ్చిన పెన్షన్లను తిరిగి వసూలుచేయటానికి, బొడ్డిదారిన పెన్షన్లు వసూలుకు నిర్ణయించడం ప్రభుత్వ దివాళాకోరు విధానానికి నిదర్శనమని, అలాంటి అక్రమమైన వసూలును వదలి, తక్షణమే పెన్షన్లకు వసూళ్ళను రద్దుచెయ్యాలని కోరుతూ సమితి మరో తీర్మానం చేసింది.

విపత్ప్రాంతాల నుండి వచ్చిన సభ్యులు తమ ప్రాంతాల పరిస్థితులను వివరించారు.

బద్వేల్, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, తాలూకాల్లో గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న కరువు పరిస్థితి తీవ్ర రూపం దాల్చిందని, బద్వేలు తాలూకాలో యిప్పటికే చాలామంది వ్యవసాయ కార్మికులు పొట్ట చేతపట్టుకొని వలస పోయారని, మిగతా తాలూకాల్లో కూడా వ్యవసాయ కార్మికులు వలస పోయేందుకు తయారవుతున్నారని వారు వివరించారు.

పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం యీ తాలూకాల్లో కరువు నివారణ కార్యక్రమాలు తక్షణం చేపట్టాలని, యీ సమావేశం తీర్మానం చేసింది. కరువు పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు తీవ్రమైన ఆందోళన చేయాలని నిర్ణయించారు.

రాయలసీమ మహాసభ ఏ ఒక్క పార్టీ వేదిక కాకుండా రాయలసీమ ప్రజల హక్కుల సమస్యటించే వేదికగా చేయాలని కోరుతూ తీర్మానించాడు.

రాయలసీమ విద్యార్థి రాజకీయ పాఠశాలను జూన్ నెలాఖరులో గాని జూలై మొదటి వారంలోగానీ ప్రొద్దుటూరులో జరపాలని తీర్మానించడమైనది.

కేంద్ర ఉద్యోగులపై పగసాధింపు చర్యలు ఆపాలని విజ్ఞప్తి

రాష్ట్రపతికి మెమోరాండం

న్యూఢిల్లీ, మే 26

గత సంవత్సరం సెప్టెంబరు 10 వ తేదీ జరిగిన సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తోడ్పడి, కేంద్రం కొనసాగిస్తున్న పగ సాధింపు చర్యలను అరికట్టవలసిందిగా రాష్ట్రపతి వి. వి. గిరికి కేంద్రప్రభుత్వ ఉద్యోగుల నాయకులు విజ్ఞప్తి చేశారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల యూనియన్ల గుర్తింపును పునరుద్ధరించాలని కోరుతూ వారు రాష్ట్రపతికి ఒక మెమోరాండాన్ని అందజేశారు.

ఉద్యోగాలనుండి తొలగింపబడినవారి సంఖ్యను వెంటనే ఉద్యోగాలలోచేర్చుకోవటం జరుగుతుందనీ ప్రభుత్వం ప్రకటించినప్పటికి, ఇంకా 2 వేల మందిని ఉద్యోగాలలో చేర్చుకోవడం జరుగలేదని వారు తెలియజేశారు. వారిపై పెట్టబడిన కేసులు అలాగే వున్నాయన్నారు.

సమ్మె రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదైనదనీ, ఉద్యోగులు కేంద్రంపట్ల విశ్వాసపాత్రులై వున్నారని వారు తెలియజేశారు.

కోనసీమలో పెద్దఎత్తున కుటుంబ నియంత్రణ పథకం

రు. 2 లక్షల కేటాయింపు

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, మే 26

కోనసీమలోని 5 పంచాయతీ సమితుల్లోను కుటుంబనియంత్రణను అమలు జరుపుటకు గాను విస్తృతమైన ప్రచార కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికార్లు 90 గ్రామాలను సందర్శించి, ఆయాగ్రామాల సర్పంచులను, ఇతర పెద్దలను కలిసి కుటుంబనియంత్రణ అమలు పర్చుటలో వారి సంపూర్ణ సహకారాన్ని అర్థించారు.

ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ ఎన్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించుచున్నారు.

ఈనెల 26, 27 తేదీల్లో కోనసీమలోని 5 సమితుల్లోను 12 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పెదపేడు, కొత్తపేట, పుల్లేటికుర్రు, మానేపల్లి, కడలి, మోరి, ముమ్మిడివరం, వల్లంకుర్రు, బండార్లంక, అల్లవరం, మామిడివరం, కేశనపల్లి గ్రామాలలో ఆ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రగతి సాధించిన గ్రామాలకు మ్యూనింగ్ గ్రాంటుగా రు. 5 వేల వంతున ఇవ్వనున్నట్లు ఛైర్మన్ శ్రీ సత్యనారాయణరావు ప్రకటించారు. కోనసీమలో విస్తృతంగాతలపెట్టిన ఈకార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేయబడిన చికిత్సా కేంద్రాలకు రు. 2 లక్షలు కేటాయించబడినవని, వెంటనేగల అవసరాలకై అప్పుడే రు. 50 వేలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి అందజేయబడ్డాయనిజిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు విన్న ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

తీవ్ర స్థాయిలో తలపెట్టిన ఈ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సా కార్యక్రమాన్ని "ఈనంవత్సరపు కార్యక్రమం"గా భావించి పూర్తిగా విజయవంతం చేయుటకు గ్రామ పంచాయితీలు సమర్థవంతంగా కృషి చేయవలసిందిగా వివిధ పంచాయితీల సర్పంచులను తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ సత్యనారాయణరావు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

తుపాను నష్టాలపై విపులమైన చర్చ

వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశంపై ఎల్లమందారెడ్డి వివరణ

విజయవాడ, మే 26

జూన్ 2, 3 తారీఖుల్లో విజయవాడలోజరుగబోవు వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం గురించి ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధానకార్యదర్శి శ్రీఎల్లమందారెడ్డి ఒక ప్రకటన చేశారు.

గత వారంలో కోస్తా ప్రాంతంలో సంభవించిన భీకరతుపాను పరిణామంగా కనీవినీ ఎరుగని నష్టం కలిగినది. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎంతోనష్టం సంభవించినది.

ముఖ్యంగా తుపానుకు గురైన ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు సర్వం కోల్పోయారు. ఇల్లు, వాకిలి తినటానికి తిండి ఏమీలేవు.

ప్రభుత్వం. వీరి పరిస్థితి ఇంతవరకు సరిగా పట్టించుకొనటంలేదు. సరైన రక్షణలేదో రాజోవు రోజులలో, అంటువ్యాధులకు, ఆకలిబాధలకు, గురయ్యే ప్రమాదమున్నది. అత్యవసరంగా వ్యవసాయ కార్మిక సంఘాలు, కార్యకర్తలు కదలి వీరి నివసయమై కృషిచేయాలి.

జూన్ 2, 3 తేదీలలో విజయవాడలో జరుగు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరులు, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలవ్యవసాయకార్మికసంఘాలకార్యకర్తల సమావేశంలో వరదబాధితులైన ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు సహాయ కార్యక్రమం విషయం చర్చించి కార్యక్రమం తీసుకోబడును. కాన వరదల వలన గలిగిన నష్టాలకు సంబంధించిన వివరాలు సమాచారం సేకరించుకు రావలని నరిగా కోరుతున్నాను.

ఈ సమావేశంలో చర్చించవలసినంతటి పెంచలగు సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారం కూడా సేకరించుకు రావలసినదిగా కోరుచున్నాను.

దక్షిణ అమెరికాలోని ఉరుగ్వేలో జరిగిన రాజ్యసమాంతరం డ్రైవరుతో సహా ముగ్గురు మరణించినట్లు తెలుస్తోంది.

ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సదస్సు

కె. ఎం. ఖాన్ ఖండన

హైదరాబాదు మే 24

ప్రత్యేక తెలంగాణా డిమాండ్‌ను బలపరచడానికి సుల్తాన్‌బజారులోని ఐ. ఎం. ఎ. హాలులో జరిగిందని చెప్పబడుతున్న వైద్య ఉద్యోగుల సదస్సులో 99 శాతం ఆస్పత్రి సిబ్బంది, పౌర ఆరోగ్య కార్మికులు పాల్గొనలేదని ఐ. ఎన్. టి. యు. సి. ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. ఖాన్ నేడు ప్రకటించారు.

చిన్న రాష్ట్రాలకు శ్రీ దేశాయ్ వ్యతిరేకత

బొంబాయి, మే 24

చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు తాను అనుకూలం కాదని ఉపప్రధాని శ్రీ మురార్జి దేశాయి నేడిక్కడ తెలియజేశారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటువలన దేశం పటిష్టవంతం అవటానికి బదులుగా బలహీన పడుతుందని అన్నారు.

చిన్న రాష్ట్రాలపై సులభంగా కేంద్రం అజమాయిషీ చేయవచ్చునను కోవటం భేదాభిప్రాయమని శ్రీ దేశాయి పేర్కొన్నారు. రాష్ట్రాలు దేశాన్ని పటిష్టవంతం చేయటానికి కాని, బలహీనపరచటానికి కాదని అన్నారు.

చిన్న రాష్ట్రాలు వున్నట్లయితే వనరులు కూడా తక్కువగా వుంటాయనీ, అప్పుడు సమన్వయ పరచటం కూడ కష్టం అవుతుందని శ్రీ దేశాయి చెప్పారు.

రాజకీయ విభజన జరగటం లేదట

దేశంలోని ఏ పార్టీలోకూడా రాజకీయ విభజన జరగటంలేదని శ్రీ దేశాయి అన్నారు.

కొన్నిసమస్యలను అంగీకరిస్తూ మరికొన్ని సమస్యలపై మేధావులు వివేచిస్తూ వుంటారని ఆయన పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ పథకానికి సహాయం

న్యూఢిల్లీ, మే 24

భారత కుటుంబనియంత్రణ పథకానికి అధిక సహాయం అందజేయాలని ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందం సిఫారసుచేసింది.

కుటుంబ నియంత్రణ పథకాన్ని పరిశీలించే నిమిత్తం ఐక్యరాజ్యసమితి బృందం భారతలో పర్యటిస్తుంది.

1965 [illegible] కుటుంబ నియంత్రణ ఉద్యోగాపనరాలకుక మెత్తాలను [illegible] లని విద్యామంత్రిత్వశాఖయూనివర్సిటీ బృందం [illegible] ఏర్పాటు చేసిన [illegible] జేసింది.

ఇతర అభివృద్ధిపథకాలతోపాటు కుటుంబ నియంత్రణ పథకాన్నికూడా అభివృద్ధిచేయాలని ఈబృందం తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

విదేశీ జోక్యం లేకుండా వియత్నాం సమస్య పరిష్కారం

శ్రీ దినేష్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 26

విదేశీ జోక్యం లేకుండా వియత్నాం ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునేందుకు అనుమతివ్వటం వియత్నాం సమస్య పరిష్కారానికి ఉత్తమ మార్గమని భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్, నేడు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి విలియమ్ రోజర్స్‌తో జరిపిన సంప్రతింపులలో స్పష్టం చేశారు.

రోగర్స్‌తో సంభాషణలు జరిపిన అనంతరం శ్రీ దినేష్‌సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అనేక సమస్యలపై తామిద్దరి మధ్యచర్చలు జరిగాయనిఅన్నారు.

వియత్నాం సమస్య పరిష్కృతికి వియత్నాంగ్ విముక్తిదళాలు ప్రతిపాదించిన దశసూత్ర పథకం. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ అష్టసూత్ర పథకం శాంతియుత పరిష్కారమార్గాన్ని కనుగొనేందుకు తీసుకునే చర్చలలో భాగంగా భారతప్రమేయత్వం భావిస్తున్నదని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

ఆగ్నేయాసియాలో శతృత్వాన్ని నివారించేందుకు అమెరికాచేస్తున్న ప్రయత్నాలపై భారతీయనాయకులతో చర్చించానని అమెరికా విదేశాంగశాఖ మంత్రి రోజర్స్ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

శాంతిని కాపాడేందుకు నిక్సన్ సూచించిన అంతర్జాతీయ పరిశీలక బృందానికి భారతదేశం పంపిన సమస్య తన చర్చలలో రాజకీయ రోజర్స్ తెలియ చేశారు. అయితే చర్చల సందర్భంగా ఆగ్నేయాసియా సమస్యపై చర్చించడం జరిగిందని అన్నారు.

వియత్నాం సమస్యపై ప్రాంతీయ నైతిక సహకారం వివరములు పరిశీలించటం జరిగింది అని విలేకరుల ప్రశ్నించగా ఆ విషయమై ఎటువంటి చర్చలు జరపలేదని రోజర్స్ తెలియచేశారు.

ఆర్థిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరిగాయని రోజర్స్ తెలియచేశారు.

ఇక్కడకు వచ్చిన విలియమ్ రోజర్స్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ను విడివిడిగా కలుసుకుని చర్చలు జరిపారు. రోజర్స్ శ్రీమతి ఇందిరాగాంధీకి, నిక్సన్ రాసిన లేఖను అందచేశారు.

ఆ లేఖ వ్యక్తిగతమైనదని, అందులోని విషయాలు వెల్లడి చేయలేనని రోజర్స్ తెలియ చేశారు.

భారతదేశం వచ్చిన వెంటనే ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయితో సంభాషణలు జరిపానని రోగర్స్ తెలియచేశారు.

1969-70 సంవత్సరాలు సంబంధించి భారతకు అమెరికా సహాయం గత సంవత్సరంకన్న ఎక్కువగా వుండనున్నదని, తెలుస్తున్నది

శ్రీ దినేష్‌సింగ్‌తో జరిపిన చర్చలలో అమెరికా విదేశాంగ శాఖామంత్రి విలియమ్ రోజర్స్ ఈ విషయాన్ని తెలియచేసినట్లు తెలుస్తుంది.

అమెరికా డాలరు ఋణ సహాయం ఇచ్చినంగా ఎంత వుంటుందో వెల్లడి చేయనప్పటికి 300 లక్షల డాలర్లకు పైగా ఈ సహాయం వుంటవచ్చునని తెలుస్తున్నది.

విలియమ్ రోగర్స్ ఆహ్వానాన్ని పురస్కరించుకుని శ్రీ దినేష్‌సింగ్ జూలై మాసంలో అమెరికాలో పర్యటిస్తారు.

చర్చల సందర్భంగా రోజర్స్ తమ దేశంలో పర్యటించవలసిందిగా శ్రీ దినేష్ సింగ్‌ను ఆహ్వానించారు.

యాహ్యాఖాన్‌తో రోజర్స్ సంభాషణలు

న్యూఢిల్లీ నుండి నేరు లాహోరువచ్చిన అమెరికా విదేశాంగ శాఖామంత్రి విలియమ్ రోజర్స్ పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తో ఉభయదేశాల సమస్యలపై చర్చించినట్లు పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

అంతర్జాతీయ పరిస్థితిపై కూడా రెండు దేశాల నాయకులు, సమీక్షించవచ్చునని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

పాకిస్తాన్ అమెరికా ఆయుధ సహాయంపై వున్న ఆంక్షలను తొలగించ వలసిందిగా జనరల్ యాహ్యాఖాన్ విలియమ్ రోగర్స్‌ను కోరారు.

లేఖలు

రాష్ట్ర సమైక్యతకై ప్రగతిశీల శక్తులు ఏకం కావాలి

(ఈ లేఖలోని భావాలకు రచయితదిమాత్రమే బాధ్యత. వి. సం.)

ఆర్యా,

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణం కొరకు ఆందోళన ప్రారంభమై పదు నెలలు కావస్తోంది. ప్రభుత్వం ఈ ఆందోళనను రాజకీయమైన పరిష్కారం ద్వారానూ, తెలంగాణా ప్రజలలో విశ్వాస పూరిత వాతావరణం కల్పించడం ద్వారానూ ఎదుర్కొలేకపోయింది. కనీసం శాంతి భద్రతలను గూడా కాపాడలేకపోతున్నది. అడపాదడపా పతిభ్రమణంతో పోలీసు కాల్పులు జరపడం, ఎందుకుచేస్తున్నారో.

అర్థంలేనివిధంగా అరెస్టు చేయడంద్వారా ఉద్యమాన్ని అణచాలనుకునేటి సమర్థత దుష్టనత్వాన్ని మాత్రమే ప్రభుత్వం ప్రదర్శిస్తోంది.

ప్రజలలో విశ్వాసం కలిగించేటందుకై ముందుగా ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వాలనీ, తెలంగాణావారినుండే నూతన ముఖ్యమంత్రి రావాలనీ చేయండి గా నూతనంగా చెబితేవాని ముందు శంఖంనూదిరైనాయి.

తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో భాగంగానే స్వయం ప్రతిపత్తిగల ప్రాంతంగా రూపొందించేందుకై రాజ్యాంగాన్ని వవరించాలనే సూచన త్రోసివేయబడింది. కాగా ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి గూడా ఈ సమస్యను ఏదో ప్రదేశ్ కాంగ్రెస్ అంతరంగిక సమస్యగా పరిగణించుతున్నట్లు కనుపిస్తున్నది. మంత్రివర్గ విస్తరణద్వారా సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం వీరి పిల్లతరహాకు, దార్శనికతారాహిత్యానికి నిదర్శనం మాత్రమే కాగలదు.

పరిస్థితిమారుతే విషమిస్తోంది. పాలకుల మూర్ఖత్వం, ప్రతిపక్షాల అసమర్థత కలసి తెలంగాణా వేర్పాటుకే దారితీసే ప్రమాదం కనుపిస్తున్నది.

తెలంగాణా ఏర్పాటనేది కేవలం తెలంగాణాకే పరిమితమైనదనుకుంటే, అది తప్పుఅంచనా కాగలదు. ఎన్నోఏండ్ల ప్రజాందోళన, పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి పరిణంగా 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అది మొదలు దాదాపు 15 ఏండ్లు దేశంలో భాషాప్రాతిపదికన రాష్ట్రాల నిర్మాణాలు, సరిహద్దు సర్దుబాట్లు పూర్తికావటానికి పట్టింది. కొన్నిచోట్ల అవి యింకా పూర్తికానేలేదు గూడా.

ఇప్పుడు రాష్ట్రాల నిర్మాణానికి భాషాప్రాతిపదిక గాక ఇతర ప్రాతిపదికలను స్వీకరించాలనే వాదం తెలంగాణాతో ప్రారంభమై ఒక్క [illegible] మైనుకపడినతనమే ప్రాంతీయ ప్రాంతాలను, గుంటూరుజిల్లాలోని మెట్టప్రాంతాలనూ తమ [illegible] కలుపుకోవడానికి తెలంగాణావాదులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

పాత సర్వదేశ సంస్థానాల ప్రాంతాలకు వేరే రాష్ట్రాలు ఇవ్వాలన్నట్లయితే ఎన్ని పదుల రాష్ట్రాలు అదనంగా రూపొందించబడాలి? ఈ స్థితిలోనే చిన్న రాష్ట్రాల నిర్మాణం అవసరమనీ ప్రజల ప్రాంతీయమైన వాంఛలను అది సంతృప్తిపరచడమే గాక కేంద్రాన్ని బలపరచడానికి సహకరిస్తుందనీ గూడా ఒకవాదం బయలుదేరింది. అంటే కేంద్రం బలంగా వుండాలా? రాష్ట్రాలు బలంగా వుండాలా? అనే దగ్గరకు ప్రశ్న వచ్చిందన్న మాట. నిజానికి ప్రశ్న అంతకంటే గూడా లోతైనది.

ఒక వంక నాలుగో పంచవర్ష ప్రణాళిక త్రిశంకు స్వర్గంలో వ్రేలాడుతోంది. వి డే కి డుణాలు నెత్తిమీద నాట్యం చేస్తున్నాయి. పారిశ్రామిక విస్తరణ పూర్తిగా స్తంభించిపోయింది. నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తోంది. యువతరంలో అసంతృప్తి మాయ్యకోసం తపన వివరీతంగా పెరిగిపోతోంది. దీనిని సరైన మార్గాలలో సంతుటిత పరచి, నేటి రుగ్ణ వ్యవస్థను రద్దుపరచే శక్తిగా రూపొందించడములో సోషలిస్టు శక్తులు విఫలమైనాయి. ఈ వైఫల్యం అసహనాన్ని తీసుకొని యువక నిరుద్యోగులను ప్రక్కదారులవెంట మళ్ళించి తమను తాము రక్షించుకునేందుకు వీలుగా నేటి పుడ్యూడల్ - పెట్టుబడిదారీ శక్తులు ప్రాంతీయ ద్వేషాలనూ, 'ముల్కీ' వాదాలను రెచ్చగొడుతున్నాయి.

మరాఠీ యువకులకు పని దొరక్క పోవడానికి మరాఠీ పని వాడ కారణమనో, తెలంగాణా యువకుడు నిరుద్యోగిగా వుండడానికి ఆంధ్ర కోస్తా ఉద్యోగి కారణమనో నమ్మించడం జరుగుతోంది. చేసుకు పని దొరికి నా రెండు పూటలూ తిండికోసం, ప్రాథమిక హక్కులకోసం దేవులాడుతున్న కార్మికవర్గంపైకి నిరుద్యోగ రాక్షసిచేత పీడ పడుతున్న యువకులను పురికొల్పి తాను ఆనందంగా గడ్డునవుండి పొంచి చూస్తుండేనాటి పాలకవర్గం.

చిన్నరాష్ట్రాలు ఏర్పడినకొద్దీ ధనవంతుల మధ్య పోటీల అవసరం తగ్గిపోయి గుత్తదారీతనం సురక్షితమయ్యే అవకాశంగూడా వుంది. దీనినిగూడా పాలకులైన ధనికవర్గం గుర్తించే వుంటుంది.

ఈ ఇంయూటంలో, విషవలయంలో ప్రజలు మునిగి తేలుతూవుంటే వర్గపోరాటాలనేవి దేశంలో కనీసం మరొక 10 [illegible] ఏండ్లు వాయిదా పడనేయవచ్చునేవి [illegible]

ఈపరిస్థితిలో ప్రగతిశీలశక్తుల కర్తవ్యం ఏమిటి? కేవలం "సూనం చెప్పేది చెప్పాం, ప్రభుత్వం వినడంలేదు. ఏం చేస్తాంలే" అని ప్రేక్షకులుగా నిలవడమా? లేక దనాఢ్య వర్గాల కుట్రలవుండి దేశాన్ని రక్షించు కోవడానికి కార్యోన్ముఖులు కావడమా?

తెలుగునేల ఒక్కటిగా వుండాలని ఉపన్యాసాలిచ్చినా, రాజీ సూత్రపు గురించి పాటలు కట్టినా, ఒరిగేదేమీలేదు.

తెలంగాణా ప్రాంతంలో పెరిగిపోతున్న ఆవిశ్వాస వాతావరణాన్ని తొలగించనిదే ఐక్యత కాపాడటం సాధ్యం కాదు. దీనికి రాష్ట్రకాంగ్రెసు ప్రభుత్వంగాన్నీ అటంకంగా పరిణమించినవి. మిగతా అభిప్రాయభేదాలన్నీ ప్రక్కనుపెట్టి ప్రస్తుతకాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదించి దించివేయడానికి వెంటనే పెద్ద ఎత్తున పోరాటం ప్రారంభించడం. అందుకు ప్రగతిశీలశక్తులుఎలాంటిసంకోచాలు లేకుండా ఒకే వేదికపైకివచ్చి పనిచేయడం అవసరం. ఇది ఆంధ్ర దేశంలో ప్రగతిశీల శక్తులకు చరిత్ర నిర్దేశించిన తక్షణకర్తవ్యం

ఇట్లు,

తుమ్మల రామదాసు,

కార్యదర్శి: రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ

పశ్చిమ జర్మనీ సాయంతో చైనా మిస్సైలీ నిల్వలు

మాస్కో, మే 26

పశ్చిమ జర్మనీ సాయంతో చైనా మిస్సైలీల నిల్వలను ఏర్పాటు చేసుకున్నదని సోవియట్ సైనిక పత్రిక వ్రాసింది.

చైనా - పశ్చిమ జర్మనీల మధ్య ఆర్థిక సంబంధాల విస్తరణంగా ఆణ్వాయుధాలు, రాకెట్ల తయారీకి ఉద్దేశించబడిందని ఈ పత్రిక వ్రాసింది.

చైనాలోని పశ్చిమ జర్మనీ నిపుణుల్లో 70 శాతం యుద్ధావసర వస్తూత్పత్తిలో నిమగ్నమయి వున్నారు. చ

బియ్యంపంపిణీలో మున్సిపల్ అధికారుల అవక తవకలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 25

విజయవాడ తుపాను బాధితులకు బియ్యం సరఫరా మున్సిపాలిటీకి అప్పగించటంతో నేడు యీ పనిలో మరిన్ని అవకతవకలు ప్రవేశించాయి. నేడు బియ్యంపంపిణీని మున్సిపల్ అధికారులు చిత్తంవచ్చినట్లు అమలు జరిపారు.

నగరంలో ఉంటున్న పేద ప్రజానీకానికి బియ్యం సరఫరా చేసేబాధ్యతను రెవిన్యూ అధికారులు తనిసంపేస్తైనా దగ్గరినిజేస్తారు. నేడు ఆ పద్ధతి చాలాచోట్ల విపరీతంగా జరిగింది. దానితో నిజమైన పేద ప్రజలకు బియ్యం అందనేలేదు.

మున్సిపల్ అధికారులు లారీపై బియ్యం తేవటం, రాగానే కిటికీలోని జనాన్ని ఉద్దేశించి "ఓ పాతికమంది వచ్చి బియ్యం తీసుకోండి" అని కేకవేయటం. మ్యాలో చేరిన పాతికమంది జనానికి బియ్యం కొలిచి మిగిలిన వారికి బియ్యం అయిపోయాయని చెప్పి వెళ్ళిపోవటమే అనేకచోట్ల జరిగింది.

లారీలు దొరకని స్థితి

నేడు మున్సిపల్ అధికారులకు బియ్యం సరఫరాకై లారీలు దొరకక చాలా ఆలస్యం వచ్చి వచ్చిందని తెలుస్తున్నది. కావల్సినంత ఆయిల్ యిస్తామన్నప్పటికీ లారీవాళ్ళు ఓపట్టాన ఈ పనికి అంగీకరించలేదు. కారణం తెలియదు.

పాడైన మున్సిపాలిటీ వాహనాలు

గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీకి చెందిన 3 సిటీ లారీలు పాడై వున్నాయి. వాటి ఆకృతి పట్టించుకున్నవాడే లేడు.

చుట్టుగుంటపద్ద

చుట్టుగుంటపద్ద విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయం ఆవరణలో కలదాచుకున్న తుపాను బాధితులకు నేటి సాయంత్రం బియ్యాన్ని పంపిణీ చేయడంలో అధికారులు తమచిత్తంవచ్చినట్లు ప్రవర్తించారు.

లారీలో బియ్యాన్ని తీసుకొనివచ్చిన అధికారులు విశాలాంధ్ర కార్యాలయంవద్ద లారీనాపి వరుసగా 25 మందిని నిలబడమని వారికి మాత్రమే బియ్యాన్ని పంచి పెట్టి తక్కా వెళ్ళిపోయారు.

బియ్యం పంపిణీ కార్యక్రమం మొదటి రోజున 75 కిలోల బియ్యాన్ని పంచిపెట్టారు. నిన్న రెవిన్యూ అధికార్లు వచ్చి బాధితులపేర్లను రాసుకొని ఆ ప్రకారం 25 మందికి నిన్న సాయంత్రం బియ్యాన్ని పంచిపెట్టారు. వారు పేర్లు రాసుకున్నప్పుడు అనేకమంది బాధితులు అక్కడ లేకపోవడంతో వారిపేర్లు అధికార్ల జాబితాలో ఎక్కలేదు.

నిన్న జాబితాలో ఎక్కినవారికిమాత్రం నేడు బియ్యం అందలేదు. జాబితా ప్రకారం ఇవ్వలేనందిగా అనేకమంది దెప్పినప్పటికీ వీరి గోడును పట్టించుకోవలసిన సమయంగా తుపాను గురైనవారికి బియ్యం అందకపోగా కాలు పోయేవారికి అందాయి.

ఒక స్త్రీ లారీవద్దకు వెళ్ళి బియ్యం యివ్వమని అతనగా లారీలో ఉన్న ఉద్యోగి ఆమె వద్దనున్న సంచిని తీసుకొని మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

ఈ విషయమై సబ్‌కలెక్టరు కార్యాలయానికి పోనుచే నిజంగా. బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీకి అప్పగించామని తెలిసారు.

తుపానుబాధితులపట్ల అధికారులు ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకొంటున్నారు.

కొన్ని రైళ్ళ పునరుద్ధరణ

విజయవాడ, మే 25

గత వారంలో సంభవించిన తుపానువల్ల ధ్వంసమైన రైల్వే మార్గాలు పునరుద్ధరింపబడ్డాయి. పాసింజరు బండ్లు నడపడం ప్రారంభించాయి.

బండ్లగూడ మద్రాసు హౌరా విజయవాడ హౌరాలమధ్య నడుస్తున్నవి.

6.45 పూరి-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ విజయవాడ పూరీలమధ్య నడుపుతున్నారు.

19 420 ఏలూరు రాజమండ్రి పాసింజరు ఏలూరు, రాజమండ్రిమధ్య నడుపుతున్నారు.

[illegible] తుని, రాజమండ్రి పాసింజరు తుని [illegible] మధ్య నడుపుతున్నారు.

విజయవాడ పూరీ పాసింజరు బండ్లు విజయవాడ పూరీల మధ్య నడుపుతున్నారు.

[illegible] నెం. 81, 82 గల బండ్లు "విజయవాడ హౌరా లైన్లు మధ్య 75, 78 విజయవాడ బార్సీ [illegible] నడుపుతున్నారు. పై [illegible] ఆదివారం విజయవాడ, రాజమండ్రి [illegible] ఉదయం 8-30 గంటలకు ప్రత్యేక ఖండి నుండబడుతుంది.

74, 73 రాత్రిపూట తిరువళ్ళ పాసింజరు బండ్లను రాత్రిపూట వీరాపురం మధ్య నడుపుతున్నారు. దీనికి ఆదివారం వీరాపురం విజయవాడ మధ్య ప్రత్యేక బ్యాసింజరు బండి నడుపుతుంది.

1, 72 మద్రాసు విజయవాడ వ్యాసింజరు మద్రాసు గూడూరు స్టేషన్ మధ్య నడుపుతున్నారు.

7 78 మద్రాసు, విజయవాడ పాసింజరు మద్రాసు, ఒంగోలు మధ్య నడుపుతున్నారు.

9 నెల్లూరు, విజయవాడ పాసింజరు మద్రాసు, నిడుదవోలు మధ్య నడుపుతున్నారు.

19 420 ఏలూరు రాజమండ్రి పాసింజరు ఏలూరు, రాజమండ్రిమధ్య నడుపుతున్నారు.

[illegible] తుని, రాజమండ్రి పాసింజరు తుని [illegible] మధ్య నడుపుతున్నారు.

విజయవాడ పూరీ పాసింజరు బండ్లు విజయవాడ పూరీల మధ్య నడుపుతున్నారు.

[illegible] నెం. 81, 82 గల బండ్లు "విజయవాడ హౌరా లైన్లు మధ్య 75, 78 విజయవాడ బార్సీ [illegible] నడుపుతున్నారు. పై [illegible] ఆదివారం విజయవాడ, రాజమండ్రి [illegible] ఉదయం 8-30 గంటలకు ప్రత్యేక ఖండి నుండబడుతుంది.

74, 73 రాత్రిపూట తిరువళ్ళ పాసింజరు బండ్లను రాత్రిపూట వీరాపురం మధ్య నడుపుతున్నారు. దీనికి ఆదివారం వీరాపురం విజయవాడ మధ్య ప్రత్యేక బ్యాసింజరు బండి నడుపుతుంది.

1, 72 మద్రాసు విజయవాడ వ్యాసింజరు మద్రాసు గూడూరు స్టేషన్ మధ్య నడుపుతున్నారు.

7 78 మద్రాసు, విజయవాడ పాసింజరు మద్రాసు, ఒంగోలు మధ్య నడుపుతున్నారు.

9 నెల్లూరు, విజయవాడ పాసింజరు మద్రాసు, నిడుదవోలు మధ్య నడుపుతున్నారు.

గుంటూరులో రోడ్ల మరమ్మతుకు రు. 1 లక్ష మంజూరు

మున్సిపల్ కౌన్సిల్ చే

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 25

తుపాను వలన పట్టణంలో దెబ్బతిన్న రోడ్లను, కాలువలను, చిన్న వంతెనలను బాగు చేయడానికి రు. 1 లక్ష మంజూరుచేస్తూ నేడు మున్సిపల్‌కౌన్సిల్ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి కౌన్సిల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు.

గుంటూరుజిల్లాలో తుపాను నష్టాలకు గురైన వారికి, మృతిచెందినవారికి సంతాపాన్ని ప్రకటిస్తూ నడుచుదు 2 నిమిషాలపాటు మౌనంగా నిలబడ్డారు.

రోడ్ల మరమ్మత్తుకు, నీటి సరఫరా, విద్యాలయము, చెరువుకట్టల మరమ్మత్తులకు రు. 5.70 లక్షలు, వరద నివారణ కార్యలకు సంబంధించిన కార్యక్రమాలకు కలిపి మొత్తం 12 లక్షలు ఖర్చుపుతుందని, అందులో రు. 1 లక్ష తక్షణమే ఖర్చుచేయాలని కౌన్సిల్ ఆమోదించతీర్మానంలో వున్నది.

రు. 2 50 లక్షలను గుంటూరు మున్సిపాలిటీకి మంజూరుచేయాలని ఆ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

ఇండ్లుకూలిపోయి, కొట్టుకుపోయినవారికి, నూతనగృహాలు నిర్మించుకోవడానికి ఇండ్లస్థలాలు ఒక్కొక్కరికి రు. 250 లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొకతీర్మానం చేశారు.

ఎట్టిపరిస్థితిలోనూ నీటి సరఫరా పరిస్థితి అధ్వానంగా ఉన్నదనీ, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగానిరసించారు.

18 మంది జాలర్ల జాడ తెలియని స్థితి

రేపల్లె తాలూకా కొత్తపాలెంలో

తెనాలి, మే 25

తుపాను కాలంలో గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా కొత్తపాలెం గ్రామానికి చెందిన 18 మంది జాలర్ల జాడ యింకా తెలియరాలేదు.

తప్పిపోయిన 25 మంది జాలర్లలోనూ 5 గురు మునిగిపోయారు. ఇద్దరు మాత్రమే సురక్షితంగా తిరిగివచ్చారని తెనాలి ఆర్. డి. ఓ. తెలిపారు.

జాలర్లు మే 15వ తేదీని చేపలు పట్టే నిమిత్తం సముద్రంలోకి వెళ్ళారు.

గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపై గండి

మరమ్మతు అధికార్ల అశ్రద్ధ

విజయవాడ, మే 25

కోస్తా జిల్లాలను బయట ప్రపంచంతో కలిపే గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై 220 వ మైలువద్దపడ్డ గండిని తాత్కాలికంగా రాకపోకల నిమిత్తం సరిగా మరమ్మతు చేయనందువల్ల వందలకొలది లారీలు, బస్సులు రెండువైపులా గంటల తరబడి వేచివుండవలసి వస్తున్న దుస్థితిని ప్రత్యక్షంగా చూచిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి నేడు విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాకపోకలు సాధారణ స్థితిలో సాగేనిమిత్తం గండిని పూడ్చుటకు వంద లారీల మట్టి సరిపోతుందని, ఈ కొద్ది చిన్న పని కూడా చెయ్యక పోవడం వల్ల బోధపడే దేమంటే, ప్రజలపట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించాలనే వివేకం ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.

ప్రభుత్వం యీవిధంగా ఎందుకు ప్రవర్తిస్తున్నదా అని ప్రతివారు ఆశ్చర్య పోతారు. ట్రంకు రోడ్డుకు గండిపడ్డ స్థలాన్ని ముఖ్యమంత్రి, పత్రికలవారు సందర్శించి తుపాన్ తీవ్రత్వంవల్లనేర్పడిన అడ్డంకులను ఏవిధంగా ఎదుర్కొంటున్నారో చెప్పవలసివుందని నేను కోరుతున్నాను" అని ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలోని రైలుమార్గం ఇంకా యింకా రోజులవరకు రాకపోకలకు పనికి రాదు. ట్రంకురోడ్డుకు పడ్డగండి స్థలాన్ని దాటేందుకు ఒక్కొక్కవాహనానికి ఐదు, ఆరు గంటలసమయం పడుతున్నదని ఆయన తెలిపారు.

బాపట్ల తాలూకాలో రెండులక్షల నిర్వాసితులు

తుపాను తీవ్రత్వంవల్ల ఒక్క బాపట్లతాలూకాలోనే రెండు లక్షలమంది ప్రజలు, అందులో చాలామంది వ్యవసాయ కార్మికులు నిర్వాసితులైనారని, 1000 మందికి పైగా మరణించారని అయన అన్నారు.

తక్షణ కర్తవ్యం

యుద్ధరిత్యవహణ ప్రాతిపదికపై పైన పేర్కొనబడిన వైద్య సౌకర్యాలు, ఆహార సరఫరాలు నడుపబడుతున్నవి. ప్రజలను రక్షించాలి. వారికి ఆహారం, వస్త్రాలు, వైద్య సౌకర్యాలు కల్పించాలి.

వ్యవసాయ కార్మికులకు అవసరమైన యితర ప్రజలకు ఒక నెల పాటు ఆహారం, యితర వస్తువులు సమకూర్చి పనులు చేయాలి. ఏప్రిల్‌లో రైతులకు పంపిణీ చేసిన విత్తనాలు, ఎరువులు, అప్పులు, గ్రాంటులు యివ్వాలి.

శిస్తు రెమిషన్ ప్రకటించాలి. వరదలను జాగ్రత్తగా నివారించి, పంటలను కాపాడి, కమిటీ నివేదికను అమలులో పెట్టాలి. వరదలవల్ల జరిగిన నష్టాన్ని సరిగా అంచనావేసేందుకుతగిన కార్యక్రమాన్ని తీసుకోవాలి. తుపాను బాధితులకు కేంద్రం ధన, వస్తు రూపంలో సహాయపడాలని ఆయన డిమాండ్ చేశారు.

అత్యవసరపరిస్థితిని గమనించి బాధితులను ఆదుకోవాలని ప్రజలందరినీ ఆయన కోరారు.

ఉన్నతాధికార్లు, కలెక్టర్ల సమావేశం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 26

నేడు విజయవాడలోని కెనాల్‌గెస్ట్‌హౌస్‌లో రెవిన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి, రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ గురుస్వామి, గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, ఖమ్మంజిల్లాల కలెక్టర్లు, ఇంజనీరింగ్, వ్యవసాయశాఖల అధికారులు సమావేశం జరిపారు.

మధ్యాహ్నంనుండి రాత్రి 10 వరకు దాదాపు సమావేశం సాగింది. రేపుకూడా చర్చలు కొనసాగించబోతున్నారు. ఏ విషయాలపై చర్చించింది తెలియరాలేదు.

రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు నేడు విజయవాడకు చేరుతున్నారు. కాని ఆయన ఈ సమావేశంలో పాల్గొనలేదు. చీఫ్ ఇంజనీర్ శ్రీ సత్యనారాయణరావు వ్యవసాయ డైరెక్టర్ శ్రీ రెడ్డిలు కూడా ఈ సమావేశంలో పాల్గొనలేదు. వారి శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరిపై సర్వత్రా రోషం ఖండం 28 వేల ఆసుపత్రి ఎత్తివేత బిల్లు రద్దుకు ఆందోళనకు సిద్ధం అవుతున్నారు.

బాపట్ల తాలూకాలో తుపాను బీభత్సం

జలమయమైన జమ్ములపాలెం, నర్సాయపాలెం రోడ్డు

వరద బాధితులకు తక్షణ సహాయం

ప్రభుత్వానికి గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, మే 26

ఇటీవల రాష్ట్రంలో సంభవించిన తుపాను వల్ల అన్ని జిల్లాల కన్న ఎక్కువ నష్టపోయిన గుంటూరుజిల్లా వరద బాధితులకు తక్షణం సహాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

శ్రీ నాగిరెడ్డి తమ ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:

గత అర్ధశతాబ్దంలో ఎన్నడూ రానంత భీభత్సయావంలో వచ్చిన తుపానుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటే గుంటూరుజిల్లాలో అపార నష్టాలు సంభవించాయి. బాపట్ల తాలూకాలో గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుని పోయిన ఘటనలు అనేకం వున్నాయి.

తుపాన్ ప్రమాదంలో వెయ్యిమందికి పైగా మృతి చెందటం, పేలాది సంఖ్యలో పశువులు, గొర్రెలు చనిపోవటం జరిగాయి. తుపాను గాలులకు, భారీ వర్షాలకు ఇండ్లు, ఇళ్ళారస్తు కూలిపోయి, లక్షలమంది నిర్వాసితులయి అనేక బాధలకు గురయ్యారు. అన్ని ప్రాంతాలలోని పంటకాల్వలకు, చెరువులకు గండ్లు పడినందు వల్ల, పేలాది ఎకరాలలోని దాళ్వా పంట, పండ్లు, కూరగాయలు తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

ఈ సందర్భంగా దుర్భరస్థితి పాలైన వారి కుటుంబాలను జిల్లా కమ్యూనిస్టు సమితి తరపున పరామర్శిస్తున్నాను. సానుభూతులను ప్రకటిస్తున్నాం.

జిల్లాలో జరిగిన వర్షపాత సందర్భంగా, వచ్చిన అంచనాల ప్రకారం జిల్లా మొత్తం మీద దాదాపు 30 కోట్ల మేరకు ఆస్తి నష్టం సంభవించింది. ఇంత పెద్ద ఎత్తున నష్టాలు సంభవించినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలు స్వల్పం. కనుక ప్రభుత్వం వెంటనేతదనే పాటి ప్రకటనలుమాని ఈ క్రింది సహాయ కార్యక్రమాలను తీసుకోవాలి;

నిర్వాసితులను తిరిగి పునరావాసం కల్పించేవరకు ఉచిత భోజన సదుపాయాలు కల్పించాలి. కూలిపోయిన ఇండ్లు తిరిగి నిర్మించుకునేందుకు తగిన ఆర్థిక సహాయాన్ని కలపపామానును అందించాలి. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యసౌకర్యాలు కల్పించాలి. గ్రామానికొక చొప్పున క్యాంపులు ప్రారంభించి ధాన్యం సప్లయిచేయాలి. నష్టపోయిన వ్యవసాయ కార్మికులకు, చేనేత, వెనుకబడిన చేతివృత్తిదారులకు అవసరమైన ఆర్థికసహాయాన్ని యివ్వాలి. పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో శిస్తు రెమిషన్ ఇవ్వాలి. బకాయి శిస్తులు, తక్కావీసులాదాయ మొదలయిన బకాయిలను వసూళ్ళను నిలిపివేయాలి.

పశువులు, ఎడువుకొనుగోలుకు, పాడైన భూములు బాగుచేసుకునేందుకు వీలుగా అప్పులు యివ్వాలి. వితరణాయత్తపరచేయాలి. గండ్లుపడిన చెరువు లను, కాల్వలను రిపేరు చేసి ఈసీజనులో నాట్లుపడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

ఏ కార్యక్రమాలను వ్యక్తులు, సంస్థలు తీసుకున్నా, ప్రజాహితసంస్థల విరాళాలపైనే ఆధారపడక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి నిర్వహించవలసివున్నది.

జిల్లాలోని అన్నివర్గాల ప్రజల్లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాహితసంస్థలు సహాయక కమిటీలను ఏర్పాటుచేసి విరివిగా విరాళాలను వసూలుచేసి జిల్లాలోని తుపాను బాధితులను ఆదుకోవలసిన అవసరం వున్నది.

పార్టీ కమిటీల కార్యక్రమం

పార్టీ కమిటీలు, ప్రజాసంఘాల కార్యకర్తలు సహాయకార్యక్రమాలను నిర్వర్తించి ఒంటిపాటు, గ్రామాలవారీగా నష్టాలఅంచనాలను తెలిపినసహాయార్థం ప్రభుత్వానికి నివేదికలు పంపించి ప్రజాసహకారం పొందేటట్లు సమర్పించాలి. ప్రభుత్వ సహాయం కొరకు ఆందోళన జేయటంలో శక్తికంటా కేంద్రీకరించి కృషి చేయవలసిందిగా అభిప్రాయిస్తున్నాం.

ఇప్పటికే గుంటూరు పట్టణం, బాపట్ల, వీరాల, సంగమగిరి, పెదనందిపాడు, పెదకాకాని, పెదపలకలూరు

మూడో ప్రపంచ యుద్ధం పై హానోయ్ హెచ్చరిక

టోక్యో, మే 26

"మూడవ ప్రపంచయుద్ధం ప్రారంభం అయితే ప్రపంచ శ్రామిక వర్గం, విప్లవ ప్రజలు బంధనాలు తప్ప యింకేమీ పోవనీ, పైగా నూతన కమ్యూనిస్టు ప్రపంచం ఆవిర్భవించు తుంద"ని చైనా నేడు తెలిపింది.

అమెరికా, రాయబార్యాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో వ్యతిరేకంగా చైనా సాంస్కృతిక విప్లవం. ఇంకో వేపున్నగ్ ఖానలు, మరింత తీవ్రమైన విప్లవ బోధలు తపానును ఉత్తేజపరుస్తాయి పెకింగ్ అధికార వార్తా సంస్థ హెచ్చరించినట్లూ ప్రకటించింది.

అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ తన పాలన యుద్ధతంత్రాన్ని తీవ్రంగా విమర్శిస్తూ హానోయ్ ఇదివరకే వ్యాసం ప్రచురించింది.

నిక్సన్ అకారణంగా లేదా గండ్ర గోళంలో పడ్డారని, పరిష్కరించలని ఆర్థిక సంక్షోభంలో అమెరికా తీవ్రంగా తెలిపి ది.

ప్రపంచంలో అభివృద్ధి నిరోధకులలో అత్యధిక భాగం సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నారనీ, అటు సృదేశాలలోనూ యిటు విదేశాలలో అనేక చిక్కులు ఎదుర్కొంటు న్నారన్నీ తెలిపింది.

సోవియట్ ప్రభుత్వాన్ని సమాధి చేయాలట

అన్ని దేశాల ప్రజలందరూ చేతు లు కలిపి సోవియట్ ప్రభుత్వాన్ని పూర్తిగా సమాధి చేయవలసిందిగా చైనా నేడు సోవియట్ ప్రజలకు ఆయాచిత సలహా యిచ్చింది.

పెకింగ్ అధికార పత్రిక "పీపుల్స్ డెయిలీ" ఒక వ్యాసంవ్రాస్తూ యీ పిలుపు యిచ్చింది.

సోవియట్ ప్రభుత్వం, సోవలిజం, సోవియట్ ప్రజల బద్ధశత్రువు అని ఆరోపించింది.

చైనా దుస్సాహసిక విధానం

సోవియట్, మంగోలియాల తీవ్ర విమర్శ

మాస్కో, మే 26

ఇటీవల జరిగిన చైనా - సోవియట్ సరిహద్దు సంఘర్షణలో మంగోలియా. సోవియట్ యూనియన్ వైఖరిని బలపరచింది.

సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీ మంగోలియాలో పర్యటనను పురస్కరించుకొని విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని తెలియచేశారు.

[illegible] ప్రకటనను నిన్న సోవియట్ [illegible] ప్రకటించింది.

[illegible] అగ్రరాజ్య దురహంకారం, సోషలిస్టు దేశాలు, నిజమైన విప్లవ శక్తులు అన్నీ సామ్రాజ్యవాద, దుర్మార్గ మణ కుట్రలకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలను హానికిచేస్తున్నదని రెండు దేశాలు తమ సంయుక్త ప్రకటనలో తెలియచేశాయి.

సంయుక్త ప్రకటనలో యింకా ఈ విధంగా తెలియజేశారు:

"చైనా అధికారులు సోవియట్ - చైనా సరిహద్దులలో ప్రదర్శించిన రెచ్చగొట్టేపర్యటలు చైనా దుందుడుకు విధానానికి సూచనలు. చైనా విధానం అంతర్జాతీయ ఉద్రిక్తతను పెంచడానికి ఉద్దేశించబడినది.

ఈ రెచ్చగొట్టే దుర్యత్నాలు సంభవించిన మార్చి 29 న సోవియట్ ప్రభుత్వం తెలియచేసిన అభిప్రాయాలతో, నిర్ధారణలలో మంగోలియా ప్రభుత్వం పూర్తిగా పాలు పంచుకొంటున్నది.

దక్షిణాఫ్రికాలోని అంగోలాలో జరిగిన తోటుప్రమాదంలో యిద్దరు మరణించినట్లు తెలుస్తోంది.

పాక్‌కు అమెరికా ఆయుధ సహాయం

పరిశీలనలో వున్నట్లు రోజర్స్ వెల్లడి

లాహోర్, మే 25

పాకిస్తాన్‌కు ఆయుధాలను సప్లయి చేసే విషయమై అమెరికా పరిశీలిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ మంత్రి విలియమ్ రోజర్స్ నేడిక్కడ తెలియచేశారు.

పాకిస్తాన్‌లో 19 గంటల పర్యటన అనంతరం కాబుల్ బయలుదేరే ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయుధ సరఫరాను తిరిగి కొనసాగించే విషయమై అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తో చర్చించినట్లు రోజర్స్ తెలియచేశారు.

అయితే చర్చలలో ఎటువంటి అంగీకారం కుదరలేదని అన్నారు. ఇతర విదేశాలతోపాటు ఈ సమస్యనుకూడా పరిశీలించటం జరుగుతున్నది. ప్రస్తుత సమయంలో ఈ విషయమై ఎటువంటి వాగ్దానాన్ని చేసే స్థితిలో నేనులేను అని రోజర్స్ అన్నారు.

పాకిస్తాన్, అమెరికాల మధ్య సంబంధాలు నిష్టవంతంకాగలవనే ఆశాభావాన్ని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌కు పంపిన ప్రత్యేక సందేశంలో వెలిబుచ్చారు.

నిక్సన్ ప్రత్యేక సందేశాన్ని విలియమ్ రోజర్స్, నిన్న యాహ్యాఖాన్‌ను కలుసుకుని అందచేసినట్లు నేడు పాక్ రేడియో తెలిపింది.

వీత్నాంగ్ దశసూత్ర పథకానికి హోచిమిన్ తోడ్పాటు

టోక్యో, మే 26

వియత్నాం సమస్య పరిష్కారానికి పారిస్ శాంతిచర్చలలో జాతీయ మోచన సంఘం అన్నప్రతిపాదించిన దశసూత్రపథకాన్ని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ నేడు బలపరిచారు.

ఈ ప్రతిపాదన సహేతుకమైనదీ, వివేకవంతమైనదీ అని అన్నాడు.

జాతీయ విమోచన సంఘటన అధ్యక్షుడు గుయెన్ హువాథోను ఒక సందేశం పంపిస్తూ యీ విషయం తెలియజేశారు. హోచిమిన్ 79 వ జన్మదినోత్సవం సందర్భంగా థో పంపిన అభినందన సందేశానికి జవాబుగా ఈ సందేశం పంపించారు.

కౌలాలంపూర్‌లో తిరిగి అల్లర్లు

కౌలాలంపూర్, మే 25

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో గత కొంత రోజుల అనంతరం నేడు తిరిగి అల్లర్లు ప్రారంభమయ్యాయి.

ఈ రోజు 10 చైనీయుల షాపులను, 12 మలయన్ ఇండ్లను తగులపెట్టారు. గస్తీ తిరుగుతున్న భద్రతా దళాలపై కూడ మండుతున్న వస్తువులిని విసరినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ రోజు మరొక 354 మందిని అరెస్టు చేసినట్లు ప్రభుత్వం తెలియచేసింది. చైనీయులకు, మలయన్ల మధ్య ఘర్షణలు ప్రారంభమయినప్పటి నుండి యిప్పటివరకు 4,481 మందిని అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో ఎక్కువ మంది కర్ఫ్యూ ఆజ్ఞలను ఉల్లంఘించినవారు. అరెస్టయినవారిలో ఇంకా రాజకీయ వేత్తలు, రహస్య సంఘాలకు చెందిన సభ్యులు, అతివాద కమ్యూనిస్టులు ఉన్నారు.

సాయుధులైన రక్షకభటుల సహాయంతో అగ్నిమాపక దళాలు మంటలను ఆరుపుకొని తెచ్చాయి. మంటలలో ఎవరైనా చిక్కుకుని పోయింది లేనిదియింకా తెలియరాలేదు. ప్రజలలో ఎటువంటి భయాందోళనలు కలుగకుండా భద్రతా దళాలు ప్రమాదస్థలానికి చేరుకున్నాయి.

దుండగులపై తీవ్రమైన దర్యాప్తు తీసుకోవడం జరుగుతుందని మలేషియా ఉప ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ హెచ్చరించాడు. లైసెన్సుతో ఆయుధాలు కలిగివున్న పౌరులందరూ తమ ఆయుధాలను పోలీసులకు వశపరచవలసిందిగా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈరోజు ఆలజడుల ప్రారంభంలో అనేక మంది భద్రతాదళ సైనికులు గాయపడినట్లు ప్రభుత్వం తెలియచేసింది. రాజధాని అంతటా అనేక పర్యాయాలు తుపాకీలు ప్రయోగించినట్లు శబ్దాలు వినవచ్చాయి.

అమెరికా సైనికులపై వియత్నాంగ్ దాడులు

సైగాన్, మే 25

వరుసగా మూడవ రోజు సైగాన్‌కు 96 కిలోమీటర్ల దూరంలోవున్న యామెలాన్ వద్ద నిన్న వియత్నాంగ్, అమెరికా సైనికుల మధ్య తీవ్ర పోరాటం జరిగింది.

ఈపోరాటంలో యిద్దరుఅమెరికా సైనికులు మరణించారు. మరొక 12 మంది గాయపడ్డారు.

దానాంగ్‌కు దక్షిణంగా వున్న కోస్టాల్ పట్టణంపై వియత్నాంగ్ దళాలు దాడి జరిపి అమెరికా ఇంజనీరింగు యూనిట్ కు చెందిన 6 గురు సైనికులను చంపివేశారు. మరొక 10 మందిని గాయపర్చారు.

నిన్నరాత్రి వియత్నాంగ్ దళాలు మూడు ప్రాంతీయ రాజధానులపైన మోర్టార్ దాడులతో దాడులు జరిపారని అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది.

వార్సా - నాటో కూటాల రద్దుకై రుమేనియా అధ్యక్షుని విజ్ఞప్తి

వియన్నా, మే 25

యూరప్‌లో శాంతి, భద్రతల రక్షణకు "నాటో, వార్సా కూటాలను" రెండింటిని రద్దుచేయాలని రుమేనియా అధ్యక్షుడు, కమ్యూనిస్టుపార్టీ నాయకుడు నికోలాస్ సిసెస్కో అన్నారు.

రెండు సైనిక కూటాలను రద్దు చేయాలని గతంలో అనేక పర్యాయాలు రుమేనియా కోరింది.

రుమేనియా వార్సా మిత్ర రాజ్యాల సభ్య రాలుగా, కామెకాన్ సమితి సభ్యురాలుగా వుంటున్నది.

యాహ్యాఖాన్‌కు భుట్టో హెచ్చరిక

ప్రజల అవసరాలు తీర్చ నట్లయితే పతనం తప్పదని

న్యూఢిల్లీ, మే 25

పాకిస్తాన్ ప్రజల అవసరాలను తీర్చనట్లయితే అధికారంనుండి అధ్యక్షుడు యాహ్యాఖాన్‌ను త్రోసివేయటం జరుగుతుందని అవామీలీగు నాయకుడు షేఖ్ ముజిబుర్ రెహమాన్ హెచ్చరించారు.

ప్రజల మద్దతు లేకుండా ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచంలోని ఏ దేశంలోనూ తనకే గుండెలో అధికారం చలాయించటం సాధ్యం కాదని అవామీలీగు పార్టీ నాయకుడు భుట్టో అన్నట్లు "మధ్యాసియా ఎకనమిక్ రివ్యూ" విలేకరి హెచ్చరించారు. కాన్ రావల్పిండి నుండి తెలియచేశారు. భుట్టో ఎన్నికలు యీ హెచ్చరిక చేసింది హెచ్చరిక తెలియ చేయలేదు.

దోపిడీదారులకు పెత్తనాలను జరిగిన పోరాటంలో చివరకు పాకిస్తాన్ వర్తాలే విజయాన్ని సాధిస్తాయి అయితే యిక్కడ విజయాన్ని సాధించేందుకు వియత్నాంలన్న తక్కువ కాలం పట్టుతుంది అని మోలానా భుట్టో పేర్కొన్నారు.

ఒక బలమైన రాజకీయసంస్థ నాయకుడు కూడా ఈ మాటలు చెప్పటాన్నిబట్టి పాకిస్తాన్‌లో పరిస్థితి ఎంత అసంతృప్తిగా వున్నదో అర్థమవుతుందని విలేకరి హెచ్చరించారు. రెండు ప్రాంతాల ప్రజల ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలను పరిష్కరించకపోతే పరిస్థితి తీవ్రమైన రూపం దాల్చగలదని అన్నారు.

పాకిస్తాన్ లో ఎన్నికలు జరిగి పార్టీల వ్యవస్థ ఏర్పడినప్పటికీ ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే శాంతియుత పరిస్థితి నెలకొల్పటం సాధ్యం కాదని హెచ్చరించారు.

ప్రమాదకర పరిస్థితులలో వ్యవహరించి నట్లే యాహ్యాఖాన్ తన తదనంతరం తమ దేశ సమస్యలను ఎదుర్కొనేందుకు ఎటువంటి ప్రత్యామ్నాయం లభించేటట్లు ప్రమాదకర రాజకీయ నాయకులతో యాహ్యాఖాన్ చర్చలు జరిపి, దేశ సమైక్యత ఇస్లాం మతంపై విశ్వాసం మొదలయిన అంశాలపై ఒకానొక అంగీకారాన్ని కుదుర్చుకోగలిగాడు. షేఖ్ ముజిబుర్ రెహమాన్ సమస్యలపై ఎటువంటి ఏకాభిప్రాయం కుదరలేదు అని హెచ్చరిక తెలియజేశారు.

కంప్యూటర్లవల్ల నిరుద్యోగం పెరగదని గుజ్రాల్

న్యూఢిల్లీ, మే 26

వర్గీకరణలోను యితర రంగాలలోను కంప్యూటర్ వినియోగాన్ని వ్యతిరేకించే వారిని సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు విమర్శించారు

గతించిన రోజులలో గడించిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మిగిలిపోయిన పూర్తి చేసేందుకు భారత దేశం కంప్యూటర్లను హేతువుగా వాడాలని ఆయన చెప్పారు.

కంప్యూటర్ శిక్షణా తరగతులను శ్రీ గుజ్రాల్ ప్రారంభోత్సవం జరిపారు. కంప్యూటర్ల వినియోగం వల్ల నిరుద్యోగం పెరగదని ఆయన అన్నారు.

అనవసర ఉద్యోగ వనరులు యితర మార్గాలలో కల్పించ బడతాయని ఆయన అన్నారు.

బెంగాల్ శాసన మండలి ఎన్నికలు ఆపాలని విజ్ఞప్తి

కలకత్తా, మే 25

జూలైలో జరుగవలసియున్న శాసనమండలి ఎన్నికలను జరపకుండా వుండవలసిందిగా ఎన్నికల ప్రధానాధికారిని కోరతానని బెంగాల్ కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు సిద్ధార్థ శంకర్‌రాయ్ నేడిక్కడ చెప్పాడు.

వచ్చే సమావేశాలలో బెంగాల్ శాసనమండలిని రద్దు చేసే బిల్లును రాజ్యసభ ఆమోదించనుండగా శాసనమండలి ఎన్నికలు జరపడం న్యాయ సమ్మతం కాదని శ్రీ రాయ్ పత్రికల వారితో చెప్పాడు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిన్న యిక్కడ జరిగింది. ఎన్నికలను పార్టీ వ్యతిరేకిస్తున్న సమయంలో ఎన్నికలలో పాల్గొనకూడదని నిర్ణయించ బడ్డాడు. యీ సమస్యపై కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయానికి రాలేకపోయింది.

మార్క్సిస్టు, లెనినిస్టు మూల సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1-50
2. చారిత్రక భౌతికవాదం	194	1-50
3. పెట్టుబడిదారీవిధానపు అర్థశాస్త్రం	194	1-50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1-50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1-50

ప్రథమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రగతికోసం. ప్రజాతంత్ర ఉద్యమం ప్రాణంగలిగింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు ప్రచారకులు, అభ్యాసకులు ఉద్ఘాటించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభ గ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు వివరిస్తున్నవని వారు మెచ్చుకొన్నారు. మొదటి ముద్రణ స్వల్పమే. స్వదేశాలలో ఎట్టి మార్పు రాకుండా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లలో గల అమూల్యమైన భాగాలను పొందుపర్చటం ద్వారా తెలుగు ముద్రణ మరింత పరిపుష్టి మొర్కు బడింది మొదటి ముద్రణపై వ్యక్తిగత ప్రకటించిన నమ్మకాలలోను పాఠకులు వేలలో వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది

పోస్టేజి అదనం

★

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, నిలూరురోడ్డు, విజయవాడ 2

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్: హైదరాబాద్

ADMARK

గుంటూరు - పొన్నూరు రోడ్డుపై ఆకులన్నీ రాలి మోడువోయిన చెట్లు

విదేశాంగ విధానంపై భారత ప్రభుత్వానికి పి.యస్.పి.సూచన

మైసూరు, మే 26

విదేశ ప్రమేయం లేని స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించాలని పి.ఎస్.పి. జాతీయ కార్యవర్గం నిన్న భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఆగ్రరాజ్యాలైన అమెరికా రష్యాలపై ఆధారపడకుండా, దేశ ఆర్థిక పరిస్థితిని, రక్షణ శక్తిని పెంపొందించు కోవాలని కార్యవర్గం తెలియజేసింది

గత నాలుగు దినాలనుండి ఇక్కడ సమావేశమౌతున్న పి. యస్. పి. కార్యవర్గం, తమ పార్టీ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ ఒక ప్రకటన చేసింది.

భారతదేశం, దక్షిణ, తూర్పు ఆసియా దేశాలను సమానభాగస్తులు గావించి ఆయా దేశాలతో స్నేహసంబంధాలను పెంపు చేసుకొనుటకు అవకాశాలను కనబరచాలని ప్రకటనలో తెలియజేశారు. ఆయాదేశాల ఆర్థికాభివృద్ధికి, రక్షణశక్తిపెంపుదలకు భారతదేశం సహాయ పడాలని తెలిపారు.

కర్నూలు జిల్లాలో తుఫాను నష్టం

[illegible] నిర్మాత శ్రీమతి [illegible] సందర్శించారు.

[illegible] ప్రభాకరరావు

చిత్రవారోత్సవాలు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మే 26

తుఫాను వరదబాధితుల సహాయార్థం విజయవాడ, గుంటూరు, భీమవరంలో ఈనెల 30 నుండి చేసిన చిత్రవారోత్సవాలు జరిపి వచ్చిన ధనాన్ని ప్రభుత్వానికి విరాళమిచ్చే పథకాన్ని నవయుగ పిక్చర్స్ లిమిటెడ్‌వారు రూపొందించారు.

ఈ విషయాన్ని నేడిక్కడ నవయుగ పిక్చర్స్ మేనేజర్ శ్రీ కాట్రగడ్డ నరసయ్య పత్రికలవారికి తెలిపారు. ఈ నెల 30 నుండి జూన్ 4 వ తేదీ వరకు జరిగే ఈ చిత్రోత్సవాలలో ప్రదర్శించేందుకు అన్నపూర్ణావారి ఇద్దరు మిత్రులు, తోడికోడళ్ళు, దొంగరాముడు, డాక్టర్ చక్రవర్తి, బాబూ మూవీస్ వారి మంచి మనసులు, మూగ మనసులు ఏ. వీ. ఎం. వారి భార్యా భర్తలు, రాజ్యం పిక్చర్స్ నర్తనశాల, చందమామ ఫిలిమ్స్ దొంగల్లో దొర, విక్రమ్ వారి తెనాలి రామకృష్ణ, భరణీవారి బాటసారి, శ్రీ శంకర ఫిలిమ్స్‌వారి పూజాఫలం మొత్తం 12 చిత్రాలను నిర్ణయించారు.

విజయవాడ లక్ష్మీటాకీస్, గుంటూరు లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్, భీమవరం వెంకట రామాటాకీస్‌ల వారి సహకారంతో ఈ చిత్రవారోత్సవాలు జరుపుతారు. ఈ వారోత్సవాల మూలంగా రు. 25 వేల సమకూరవచ్చునని జాయనిస్తున్నట్లు శ్రీ నరసయ్య చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని 880 టాకీసులలోను తుఫాన్‌వల్ల దెబ్బతిన్న 5 జిల్లాలలో 350 టాకీస్ లు ఉన్నాయన్నారు. ఈ తుఫానువల్ల రైతాంగం ఆర్థికంగా చాలా నష్టపోయినందున చిత్రపరిశ్రమపై కూడా ఈ ప్రభావం పడుతున్నదని ఆయన చెప్పారు.

ఈ వారోత్సవంలో పైన పేర్కొన్న కేంద్రాలలో రోజూ 3 ఆటలు ప్రదర్శిస్తారు. ఆదివారాలు 4 ఆటలు ప్రదర్శిస్తారు.

సింహళంలో భారీ వర్షాలు

30 వేలమంది నిర్వాసితులు

కొలంబో, మే 26

సింహళంలో పెరుగుతూవస్తున్న భారీ వర్షాలు మూలంగా 30 వేలమంది ప్రజలు నిర్వాసితులైనారు.

అదేరోజు వీరు మరిగాయి రాకపోకల సౌకర్యాలకు విఘాతమైన అంతరాయం సంభవించింది.

సత్తెనపల్లి తాలూకాలో రు. 2 కోట్లు పైగా నష్టం

తక్షణ సహాయం అందజేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డిమాండ్

సత్తెనపల్లి, మే 26

5 రోజులుగా కొనసాగిన తుఫాను భీభత్సానికి సత్తెనపల్లి తాలూకా గ్రామాల్లో కొన్ని వేల యిండ్లు నేలమట్టమయ్యాయి. వేల సంఖ్యలో గొర్రెలు, తదితర పశువులు మృత్యువాత బడ్డాయి. దాళ్వా పంటకు విపరీతమైన నష్టం సంభవించింది. మొత్తంమీద దాదాపు రు. 2 కోట్లపైగా నష్టం వాటిల్లిన దృష్ట్యా తాలూకాలో తుఫాను బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంజి మునలయ్య ఒక ప్రకటన చేశారు.

వివిధ ప్రాంతాల్లో జరిగిన తుఫాను నష్టాల వివరాలను తమ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

సత్తెనపల్లి, క్రోసూరు, మాచర్ల, దూళిపాళ్ళ, తీరవుల్లపాయల చెరువులు తెగిపోయాయి.

గ్రంథాలి, పూటుకూరు, రెంటపాళ్ళ, చిన్నర్లలో 200 పొగాకు బ్యారెన్లు కూలిపోయాయి.

3 వేల గొర్రెలు మృత్యువాత

నెల్లూరుజిల్లా పొదిలితాలూకా కర్నూలు జిల్లా పూర్కాపురం తాలూకా, గుంటూరు జిల్లా గురజాల తాలూకా, గ్రామాలనుండి ఎదురుకట్టుటకై రావించబడిన 1000 గొర్రెలు నాగవరంవద్ద, మాచర్ల గ్రామంవద్ద 2000 గొర్రెలు చనిపోయాయి.

దమ్మాలపాడులో

దమ్మాలపాడు గ్రామంలో 60 ఆవులు, 200 గొర్రెలు చనిపోయాయి.

ముగ్గురు మృతి

కూలిన ఇండ్లక్రింద చిగురుపాడులో ఒకరు, నాగారంలో ఒకరు, పెదమక్కెనలో ఒకరు చనిపోయారు.

మాచాలలో రెండు గేదెలు, పెదమక్కెనలో 1, సత్తెనపల్లిలో 3 గేదెలూ మిద్దెకూలి చనిపోయాయి. తాలూకాలో యింకా అనేక చోట్ల పశునష్టం సంభవించింది.

తాలూకా వివిధ గ్రామాల్లో దాదాపు 10 వేల ఇండ్లు కూలిపోయాయి.

లక్షలపంట గంగపాలు

అనేక గ్రామాల్లో కోసి పుంచిన పంట గాని, కోయకుండానే వున్న పంటగానీ, పాతడ్డు వేసినదిగాని పూర్తిగా పిటిపాలయింది. అనేక ప్రాంతాల్లో దాళ్వాపంట నష్టపడింది. దూళిపాళలో 50 బస్తాల ధాన్యం నీళ్ళపాలయింది. గణపవరంలో 20 బస్తాల ధాన్యం యిల్లు కూలి మట్టిపాలయింది. పెద మక్కెన గ్రామంలో 20 ఎకరాల దాళ్వా సమ్మూలంగా నాశనమయింది. సుమారు 75 వేల రూపాయల నష్టం సంభవించింది.

అచ్చంపేట గ్రామంలో

అచ్చంపేట గ్రామంలో భారీవర్షాల మూలంగా 3 వందలకుపైగా యిండ్లు పడిపోయాయి వీటిలో ఎక్కువ యిండ్లు పేదలవి చెందినవి.

అచ్చంపేట రైతులు పోలుపుల్లను ఎద్దులవాడుగర్రతో కుమ్మి 4 వద్దాంగులు రోడ్డుపోయి వాగులాగ తయారయింది. పాలాలపాలు ఎంతెత పడిపోయి ఆ ప్రాంతమంతా జలమయమై రహదారి, తంతి తపాలా సౌకర్యాలు స్తంభించాయి.

సాగర్ కాల్వకింద భూములలో సాగు చేసిన వెంకటపాలెం దాళ్వా పంటకు విపరీత నష్టం వాటిల్లింది. పాతర్లలో ధాన్యంతీసే అవకాశంలేక తడిపిపెట్టిన పోయాయి దాదాపుగా ఈ 5 రోజులు ప్రజాజీవితం పూర్తిగా స్తంభించిపోయింది

కొత్తపల్లి, కర్నూలు, చామర్రు చిరువు పాలు గ్రామాల్లో మరా ఇలాగే నష్టం సంభవించినట్లు వార్తలందాయి.

సహాయం అందజేయాలి

కనీస ఎదుర్కొని పరిస్థితి తీవ్రతను గుర్తించి దాన్యం చేయకుండా అవసరమైన సిబ్బందిని నియమించి నష్టాల లెక్కలను సేకరించి తగిన సహాయం అందజేయాల్సి వుంది.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అపారమయినవి. వీటిని తగినంత ఉచితంగా సహాయం చేయడం, వరి నష్టం సంభవించినవారికి వాటిని కొనుక్కునేందుకు తక్కువ వడ్డీకి అప్పులు యిస్తుంటం, పడిపోయిన యిండ్లు కట్టించుకునేందుకు సుమారు ఒక్కొక్క యింటికి రు. 400 లు అప్పుగా యిస్తుంటడం, ప్రజలకు చౌకగా ఆహార ధాన్యాలు సప్లయి చేయడం, అంటు రోగాలు సోకకుండా దర్యాప్తు తీసుకోవడం, లాంటి సహాయక కార్యక్రమాలు జరపాలి. వీటి నిర్వహణకు ప్రజా ప్రతినిధులతో సహాయక కమిటీలు ఏర్పాటు చేయాలి.

తమిళనాడులో కరువు నివారణ చర్యలు

శ్రీ కరుణానిధి వెల్లడి

మద్రాసు, మే 25

తమిళనాడులో వర్షాభావంవల్ల దాదాపు 180 లక్షలమంది ప్రజలు కరువుకు గురైనారని, రాష్ట్ర ఆహార రోళ్ళ శాఖ 12 లక్షల టన్నులకు పరిమితమయిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడిక్కడ చెప్పారు.

వర్షాభావం వల్ల రాష్ట్రప్రజలకు కల్గిన నష్టాల వివరాలను ముఖ్యమంత్రి ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుండి ప్రసంగిస్తూ వెల్లడించారు.

రాష్ట్రంలో ఏర్పడిన దుర్భర పరిస్థితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏలా ఆదుకోగలిగాయో శ్రీ కరుణానిధి వివరించారు.

కరువువల్ల 68-69లో 9 లక్షల ఎకరాలలో పంటలు పోయాయి. కోయంబత్తూరు జిల్లాలో కూడా పశువులకు దాణాలేక గ్రాసంలేదు అని ఆయన అన్నారు.

కరువుకు గురైన ప్రజలలో 25 లక్షలమంది వ్యవసాయ కార్మికులే వున్నారని అన్నారు. యీ సమస్యకు తోడు గ్రామాలకు బస్తీలకు మంచినీరు సరఫరా చేయడం మరొక సమస్యగా తయారైందని ఆయన అన్నారు. నియ్యాయితనడం తగ్గింది. గోదాములను వాడడం నేర్చుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రజలు గోధుమలకు అలవాటు పడితే రాష్ట్రంలో నియ్యం కొరత తీరుతుందని ఆయన అన్నారు.

శ్రీ బాకర్ అలీ కాబూల్ పయనం

న్యూఢిల్లీ, మే 26

ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్‌ను కలుసుకునేందుకు పార్లమెంటుసభ్యుడు శ్రీ మీర్జాబాకర్ అలీ నేడు కాబూల్‌కు బయలుదేరారు. ఆయన ఎంతో మహాత్మాగాంధీకి కార్యదర్శిగావున్న శ్రీ ప్యారేలాల్ కూడా వున్నారు. వీరు వచ్చే రోజుల్లో తిరిగి వస్తారు.

EDUCATIONAL

Homoeopathic and Bio chemic diplomas Examination by post. Prospectus free Old Indian Medical College, Barnala (Punjab)

జామా రబ్

శక్తివంతమైనది + ధర తక్కువైనది

బాధ సమాధి

60 సంవత్సరములు

బలచే ఉపయోగించి చదివినది

జామా-ఆయిల్-రబ్-ఇన్ హెల్త్ తలనొప్పి, జలుబు

బాధ వగైరాలకు

అమసో లి. లాస్ 518, మద్రాసు-1 లి. లాస్ 16460, బెంగుళూరు-16

AB

ఆంధ్రా బ్యాంక్

తేదీ మే 26, 1969

ఆంధ్రా బ్యాంక్ వారు తమ

128 వ బ్రాంచిని : రావులపాలెము (తూ.గో.జిల్లా)

129 వ బ్రాంచిని : మండపాక (ప.గో.జిల్లా)

(మండపాక బ్రాంచీ ప్రారంభకులు శ్రీ ఎమ్. హరిశ్చంద్ర ప్రసాద్‌గారు) తెరచినారు.

ఇటీవల ప్రారంభిన బ్రాంచీలు :

* కాళ్ళపూడి (ప.గో. జిల్లా). * కొవ్వలి (ప.గో. జిల్లా)
* రామచంద్రరావుపేట (ఏలూరులో రెండవది)
* బాలాజీ నగర్ (తిరుపతిలోరెండవది) * గుండుగొలను (ప.గో.జిల్లా)
* సింహాచలము (విశాఖపట్నంజిల్లా)
* కపిలేశ్వరపురం (తూ.గో. జిల్లా). దవళేశ్వరము (తూ.గో.జిల్లా
* అనపర్తి (తూ.గో.జిల్లా)

జూన్ 2, 1969 అమరావతి బ్రాంచీ (గుంటూరు జిల్లా) ప్రారంభించనున్నారు.

కె. గోపాలరావు చైర్మను

యం. వి. సుబ్బారావు జెనరల్ మేనేజరు

ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

(ఆంధ్రప్రదేశములో అతిపెద్ద బ్రాంచీలుగల బ్యాంకు)

కేంద్ర కార్యాలయము: సుల్తాన్ బజార్, హైదరాబాద్

FDSAB1156TE

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన వత్తులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీకు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

HLL-L.52 80 TL

హిందుస్థాన్ లీవర్ లి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.